Dwaraka

సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com
/leaderramanamurthy/

బుధవారం • 24 జనవరి 2018 । సంపుటి : 20 సంచిక : 177 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad



బైక్ పోయిందా.. ఇక మర్చిపోవడమే

సిఫార్సులున్నవాటికి మాత్రమే ఎఫ్‌ఐఆర్‌లు

- సాధారణ వ్యక్తులు మరిచిపోవాల్సిందే
- వారంలో 10 ద్విచక్రవాహనాలకుపైగా దొంగతనాలు
- పెరుగుతున్న బైకు చోరీలు
- అత్యధిక కేసుల్లో యువకులే దోషులు
- పెడదారి పడుతున్న యువత

చోరీ కేసులు..

ఏడాది	బైక్	కార్లు	ఆటోలు
2017	522	3	25
2016	524	8	29
2015	337	8	12

ఎక్కువగా చోరీ అయిన ప్రాంతాలు..
వన్‌టౌన్ పరిధి,
టూటౌన్ ఏరియా, మద్దిలపాలెం,
పెదవాల్తేరు, గాజువాక

విశాఖ క్రైం, న్యూస్‌లీడర్: బండి పోయింది. పోలీసులకు ఫిర్యాదు చేద్దామని కంగారుగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లాడు. ఎప్పుడు పోయింది ? ఎలా పోయింది ? అని గంటల తరబడి కారణాలు అడిగి సెల్ నెంబర్ తీసుకున్నారు.. నీ బండి దొరికినప్పుడు పిలుస్తాం.. అంటూ ఓ పోలీసు చెప్పి పంపించారు. ఇటీవల ఓ వాహనాన్ని దొంగలు ఎత్తుకెళ్లారు. పార్కింగ్ స్థలంలో ఉన్న వాహనాన్నే ఎత్తుకుపోయారు. ఈ ఘటనపై ఇటీవల ఓ బాధితుడు త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇంత వరకూ అతీగతి లేదు. కనీసం కేసు కూడా నమోదు చేయలేదు. కేవలం ఈ స్టేషన్‌లో కాదు ప్రతి పోలీస్‌స్టేషన్‌లో ఇదే తీరు. సిఫార్సులున్న వారికి మాత్రమే పనులు అవుతున్నాయి. సామాన్య వ్యక్తులు వస్తే కనీసం స్పందించే నాథుడు కరవయ్యారు. కొన్ని కేసులు నమోదు చేయాలంటే కూడా బరువుగా మారింది. ముఖ్యంగా ద్విచక్రవాహనాలు ఎత్తుకు పోయారంటే ఇక మర్చిపోవడమే మేలని వాహనదారులు భావించాల్సిన పరిస్థితి నెలకొంది. ఇటీవల ద్విచక్ర వాహనాల దొంగ తనాలు అధికమయ్యాయి. వారంలో పది ద్విచక్రవాహనాలకుపైగా దొంగతనాలకు గురవుతున్నాయి. అధికారికంగా ఈ సంఖ్య మిగతా 2లో ▶

జై.. జై.. నేతాజీ



నేతాజీ121వ జయంతి పురస్కరించుకుని జన జాగరణ సమితి ఆధ్వర్యంలో నగరంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, సమితి సభ్యులు పాల్గొని యూత్ ర్యాలీ నిర్వహించారు. - న్యూస్‌లీడర్, విశాఖపట్నం.

మత్స్యకారులను ఎస్టీలో చేర్చేందుకు వైసీపీ సిద్ధం

సమస్యలపై పార్లమెంట్లో గళమెత్తుతాం

ఎంపీ, వైసీపీ నాయకులు విజయసాయిరెడ్డి



డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: మత్స్యకారులకు రిజర్వేషన్లు కల్పించడానికి వైసీపీ సిద్ధంగా వుందని ఆపార్టీ సీనియర్ నాయకులు, ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. జీవీఎంసీ గాంధీ విగ్రహం దరి చేపడతున్న రిలే నిరహార దీక్షలు మంగళవారం 28వ రోజుకు దీక్షకు విజయసాయి రెడ్డితో పాటు ధర్మాన ప్రసాద రావు, మిగతా 2లో ▶

ఆంధ్రా, తెలంగాణ వేరు కాదు

కరీంనగర్‌లో పార్టీ కార్యకర్తల సమావేశంలో పవన్ కల్యాణ్



కరీంనగర్ : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో నిబద్ధత, బాధ్యతతో కూడిన రాజకీయాలు చేస్తానని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా జనసేన పార్టీ పోరాటం చేస్తుందని వెల్లడించారు. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలా బాద్ జిల్లాల కార్యకర్తలతో పవన్ సమావేశమయ్యారు. కరీంనగర్‌లోని శుభం గార్డెన్స్‌లో జరిగిన ఈ సమావేశంలో పవన్ ప్రసంగించారు. తెలంగాణ నేల తల్లికి ఆఖరి శ్వాస వరకు రుణపడి ఉంటానని అన్నారు. ఏ పార్టీలైనా సిద్ధాంతాలు లేకుండా ముందుకు వెళ్లలేవని.. జనసేన సిద్ధాంతాలను ఏడు సిద్ధాంతాలుగా మిగతా 2లో ▶

'ప్లాస్టిక్' రోడ్లతో పర్యావరణానికి మేలు

వ్యర్థాలతో ధృఢంగా, చౌకగా రోడ్ల నిర్మాణం

- పర్యావరణ అనుకూలం
- ప్లాస్టిక్ సమస్యకు పరిష్కారం
- సత్ఫలితాలిస్తున్న జీవీఎంసీ ప్రయోగం



విశాఖపట్నం న్యూస్ లీడర్ : శరవేగంతో అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరంలో లక్షల టన్నుల్లో పేరుకుపోతున్న వ్యర్థాల నిర్వాహణ పెద్ద సమస్యగా మారుతోంది. చెత్తను సమర్ధవంతంగా నిర్వహించడానికి నగర పాలక సంస్థ ఎప్పటికప్పుడు కొత్త కొత్త మార్గాలను అన్వేషిస్తూనే ఉంది. ఇళ్ళలో పోగయ్యే తడి చెత్త, నుంచి కంపోస్టు తయారు చేసే విధానాన్ని ప్రారంభించడం ద్వారా మంచి ఫలితాలు కనిపించాయి. అయితే ప్లాస్టిక్ తరహా వ్యర్థాలు (పొడి చెత్త) దీనికి ఉపయోగపడదు. దీంతో జీవీఎంసీ పొడిచెత్త కోసం మరో మార్గం ఎంచుకొంది. ప్లాస్టిక్, తత్సంబంధ వ్యర్థాలను తారుతో కలిపిన మిశ్రమంతో రోడ్లను నిర్మించడం మొదలు పెట్టింది. చాలా కాలం క్రితం బెంగుళూరులో దీనిని ప్రయోగాత్మకంగా చేసి మంచి ఫలితాలు రాబట్టారు. జీవీఎంసీ 2016 సంవత్సరంలో ఈ తరహా రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. పొడిచెత్తలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను ఉపయోగించి మిగతా 2లో ▶

విమానంలో సెల్ఫీకి ట్రాయ్ అనుమతి

త్వరలోనే ప్రారంభించే యోచనలో విమానయాన సంస్థలు

ఫేస్‌బుక్ ప్రియులకు ఇది ఒక వరం

ప్రత్యేక ప్రతినిధి



ఫేస్‌బుక్‌ను ప్రేమించే వారికి ఆ ప్రదేశం..ఈ ప్రదేశం అని కాదు.. ఏ నిమిషంలో వాళ్లు ఏం చేస్తున్నారో ప్రపంచానికి చెప్పేయాలంతే ! ఎక్కడున్నా సెల్ఫీ తీయడం..వెంటనే ఎఫ్‌బీలో పోస్ట్ చేయడంలో ఈ రోజుల్లో అందరికీ అలవాటు. అయితే అటువంటి వారికి విమానంలో వెళ్లేటప్పుడు మాత్రం ఇన్నాళ్లూ ఆ అవకాశం లేదు. కానీ మానంలో ప్రయాణిస్తూ మిగతా 2లో ▶

'పద్మావత్'కు సుప్రీంలో మళ్లీ ఊరట!



ఢిల్లీ : 'పద్మావత్' సినిమాకు సుప్రీం కోర్టు తీర్పు మరోసారి ఊరటనిచ్చింది. ఈ చిత్రం విడుదల గురించి మరోసారి ఆలోచించాలని కోరుతూ రాజస్థాన్, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలు సోమవారం సుప్రీం కోర్టులో పిటిషన్ వేశాయి. శాంతి భద్రతల సమస్య దృష్ట్యా తమ రాష్ట్రాల్లో సినిమా విడుదలను ఆపాలని పిటిషన్‌లో కోరారు. ఈ పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం మంగళవారం విచారణ చేపట్టింది. 'పద్మావత్' సినిమాపై ఎలాంటి నిషేధం విధించలేమని తీర్పునిచ్చింది. మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, హరియాణా రాష్ట్రాలు తమ రాష్ట్రాల్లో అనేక వివాదాలు ఎదుర్కొంటున్న 'పద్మావత్' విడుదలను నిషేధిస్తున్నట్లు మొదట వెల్లడించాయి. దీంతో చిత్ర నిర్మాత సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పరిశీలించిన న్యాయస్థానం సెన్సార్ పూర్తి చేసుకున్న ఈ సినిమాను మిగతా 2లో ▶

తిరిగి ప్రారంభమైన ట్రంప్ సర్కారు పాలన!

మూడు రోజుల క్రితం తిరస్కరణకు గురైన ఆర్థిక బిల్లులు



వాషింగ్టన్: అత్యంత కీలకమైన ఆర్థిక బిల్లులు తిరస్కరణకు గురై, స్థుప్త చేతనావస్తలోకి వెళ్లిపోయిన అమెరికా ప్రభుత్వం, తిరిగి పని మొదలు పెట్టింది. ప్రభుత్వాన్ని, పాలనను తిరిగి ప్రారంభించేలా స్వల్పకాలిక స్పెండింగ్ బిల్‌కు సెనెట్ ఆమోదం తెలిపింది. ప్రభుత్వ కార్యకలాపాలకు తాత్కాలికంగా నిధులు అందించే బిల్లును ఉభయ సభలు ఆమోదించిన అనంతరం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం మిగతా 2లో ▶

జగమేమాయ!



దేవుడా.. నన్ను పెద్దోళ్లతో సమానం చేయకపోయినా ఫర్లేదు.. ఇంతకన్నా దరిద్రుడ్ని చేయకు..!

కూతురు కావాలి!



భారతీయుల్లో ఆడపిల్లపై పెరుగుతున్న మమకారం

- గతంతో పోలిస్తే పెరిగిన ఆకాంక్ష
- బాబు కావాలని కోరుకునే మహిళలు 81 శాతం
- జాతీయ కుటుంబ, ఆరోగ్య సర్వేలో వెల్లడి

న్యూస్‌లీడర్ @ విశాఖపట్నం

ఆడపిల్ల అనగానే పుట్టిన దగ్గర నుంచి పెళ్లై అత్తారింటికెళ్లినా ఆ భారం తమ నెత్తిపైనే ఉంటుందనేది ఎప్పటి నుంచో ఉన్న భావన. ఆ క్రమంలోనే ఇంటికి మహాలక్ష్మిగా గారాలు అందుకోవాల్సిన చిట్టితల్లులు అంతకంతకు చేదుగా మారిపోయారు. ఆడ పిల్ల కడుపులో ఉందని తెలియగానే అమాంతం ఉసురు తీసేంతటి రాక్షసులు తయారైపోయారు. కుమారుడు ఉండాలనే మిగతా 2లో ▶

సంచలన వార్తాపత్రిక
లీడర్ క్లాసిఫైడ్స్

విశాఖపట్నం | బుధవారం 24-1-2018

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

'ప్లాస్టిక్' రోడ్లతో పర్యావరణానికి మేలు

(మొదటి పేజీ తరువాయి)

రోడ్లను నిర్మించడం మొదలుపెట్టి, 2017 చివరి నాటికి 16 రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేసింది. ఈ రోడ్ల వల్ల అతి ముఖ్యమైన ప్రయోజనం ఏమిటంటే ఇవి పూర్తిగా పర్యావరణ అనుకూలమైనవి. ఒకరకంగా చెప్పాలంటే పర్యావరణ పరంగా చూస్తే ప్లాస్టిక్ ఒక ప్రమాదకర రసాయనం. ఇది వాతావరణాన్ని కలుషితం చేస్తుంది. ఒక్క ప్లాస్టిక్ మాత్రమే కాదు ప్లాస్టిక్ కుటుంబానికి చెందిన రసాయనాలన్నీ పర్యావరణ ప్రతికూలమైనవే. వీటి నిర్వాహణ కష్టతరమైనది. ప్లాస్టిక్ వ్యర్థాలను భూమిలో పాతిపెడితే భూమి పాడవుతుంది. పంటలకు, భూగర్భ జలాలకు ముప్పు వాటిల్లుతుంది. కాల్చితే మరింత ప్రమాదం. విషవాయువులు వ్యాపించి మొత్తం వాతావరణాన్ని నాశనం చేస్తాయి. అలా వదిలేద్దామన్నా వందల ఏళ్ళయినా ఇవి మిగిలిన వాటిలా నశించవు. ఈ కారణాలతో ప్లాస్టిక్ మానవాళి మనుగడకే పెను సవాలుగా మారింది. అయితే రోడ్ల నిర్మాణం ద్వారా ఈ సమస్యకు చక్కని పరిష్కారం లభించింది. ప్లాస్టిక్‌తో రోడ్లను నిర్మించడం వల్ల అవి ఒకే చోట స్థిరంగా ఉంటాయి. భూమిలోపలికి వెళ్లే అవకాశం ఉండదు. ఈ రోడ్లు సాధారణ తారు రోడ్ల కంటే దృఢంగా ఉండి, చాలాకాలం నిలుస్తాయి. తారురోడ్ల కంటే నిర్మాణ వ్యయమే కాదు నిర్వాహణా వ్యయం కూడా తక్కువే. తారురోడ్లకు రెండు సంవత్సరాలకు ఒకసారి మరమ్మత్తులు చేయవలసి ఉండగా ఈ రోడ్లకు నాలుగేళ్ల వరకు ఆ అవసరం ఉండదు. భారీ వర్షాలకు తారురోడ్లు కొట్టుకుపోయినట్టు ఇవి కొట్టుకుపోవడం జరగదు. వీటన్నిటీ మించి పర్యావరణానికి ప్రమాదం కలిగించే ప్లాస్టిక్ వ్యర్థాల సమస్యకు వీటి ద్వారా నిర్మాణాత్మకమైన పరిష్కారం లభిస్తోంది. స్మార్ట్‌సిటీ ప్రాజెక్టులో భాగంగా జీవీఎంసీ ఈ తరహా రోడ్లను పెద్ద ఎత్తున నిర్మించే కార్యక్రమం చేపడుతోంది. ప్రతి రోజు నగరంలో సేకరించే పొడి చెత్తలో 6 శాతం వరకు ప్లాస్టిక్ ఉంటుందని, దీనిని వేరుచేసి రోడ్ల నిర్మాణానికి వినియోగిస్తున్నామని జీవీఎంసీ వైద్యాధికారి డాక్టర్ హేమంత్ తెలిపారు. లభ్యతను అనుసరించి ప్లాస్టిక్ వ్యర్థాలతో మరిన్ని రోడ్లు నిర్మించేందుకు యోచిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు ఈ తరహా రోడ్ల నిర్మాణానికి 2.5 కోట్లు ఖర్చుచేశామని, ప్లాస్టిక్ వినియోగం మీద ప్రజలకు అవగాహన కలిగే విధంగా రోడ్లమీద సైన్‌బోర్డులను ఏర్పాటు చేస్తున్నామని డాక్టర్ హేమంత్ వివరించారు.

బైక్ పోయిందా ఇక మర్చిపోవడమే

(మొదటి పేజీ తరువాయి)

ఉంటే.. కేసులు నమోదు చేయని వారి సంఖ్య ఇంతకు రెట్టింపు ఉంటుంది. దొంగతనాలకు పోలీసులు అడ్డుకట్ట వేయడం పక్కన పెడితే కనీసం కేసులు కూడా నమోదు చేయడం లేదు. దీంతో బాధితులు నెలల తరబడి స్టేషన్ల చుట్టూ తిరుగుతున్నారు.

సవాలక్ష కొర్రీలు..

ద్విచక్రవాహనాల దొంగతనాలపై కేసులు నమోదు చేయడానికి బాధితులు సిఫార్సులు చేయిస్తున్నా అధికారులు సవాలక్ష కొర్రీలు వేస్తున్నారు. ఆర్సీ, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలంటున్నారు. సహజంగా కార్లు, ఆపై వాహనాలకు మాత్రమే ఇన్సూరెన్స్ సక్రమంగా ఉండేలా వాహనదారులు చర్యలు తీసుకుంటారు. ద్విచక్రవాహనాలకు ప్రభుత్వశాఖల అధికారుల వాహనాలకే ఇన్సూరెన్స్ ఉండదు. సామాన్య ప్రజల ఎవరూ ఇన్సూరెన్స్ చేయించుకోరు. దీన్ని సాకుగా తీసుకుని పోలీసులు కేసులు నమోదు చేయడంలేదు. మరో బాధాకరమైన విషయం ఏమిటంటే కొత్త వాహనమైతేనే స్పందిస్తున్నారు. రెండు, మూడేళ్లు దాటిందంటే అసలు పట్టించుకోవడం లేదు. దీంతో అనేక మంది వాహనాలు పోగొట్టుకున్న ప్రజలు ఆశలు వదులుకుంటున్నారు. మరి కొందరు ఆశలు చంపుకోలేక కేసు నమోదు చేసి తమ వాహనాన్ని ఇప్పించాలంటూ స్టేషన్ల చుట్టూ తిరుగుతున్నారు.

'ఈజీ మనీ' కోసం చోరీలు..

నగరంలో మోటార్ సైకిల్ దొంగతనాల సంఖ్య నానాటికీ పెరుగుతోంది. బైకులు దొంగిలించి వాటి ద్వారా సులభంగా డబ్బులు సంపాదించడానికి యువకులు ఈ విధంగా చేస్తున్నట్టు కేసుల ద్వారా వెల్లడవుతోంది. యువతను బాగా ఆకట్టుకునే ఖరీదైన స్టైలిష్ బైకులు అత్యధికంగా చోరీ అవుతున్నట్టు తెలుస్తోంది. నగరంలో షాపింగ్ మాల్స్, రద్దీగా ఉండే రోడ్లు, క్రీడా మైదానాల సమీపంలో పార్క్ చేసిన బైకులను సులభంగా దొంగిలిస్తున్నారు. మారు తాళం చెవులను ఉపయోగించి ఎటువంటి బైకులనైనా సులువుగా లాక్ తెరిచి చోరీ చేస్తున్నారు. అయితే నమోదవుతున్న కేసులతో పోలిస్తే రికవరీ చేస్తున్న వాటి సంఖ్య తక్కువగా ఉంటోంది. పోలీసులు ఎన్ని రకాలుగా ప్రయత్నించినా చోరీ వాహనాలను కనిపెట్టడం సునాయాసంగా జరగడం లేదు. దీనికి బలమైన కారణాలు ఉన్నాయి. దొంగిలించిన బైకులను అక్కడి నుంచి దూర ప్రాంతాలకు తీసుకుపోతున్నారు. బైకుల రంగు, నెంబర్ ప్లేట్లను మార్చేస్తున్నారు. మరికొందరు బైకులను ఏ భాగానికి ఆ భాగం విడదీసి, విడి భాగాలను అమ్ముకుంటున్నారు. వీటికి కూడా బాగా డిమాండ్ ఉండడంతో ఈ విధంగా చేసి సొమ్ము చేసుకుంటున్నారు. ఇలాంటి వారి వల్ల బైకులను గుర్తుపట్టడం పోలీసులకు సాధ్యం కావడంలేదు. పోలీసులు, రవాణా శాఖ అధికారులు చెకింగ్ నిర్వహించినప్పుడు మాత్రమే ఇటువంటివి బయటపడుతున్నాయి. దీంతో దొంగలు యథేచ్ఛగా దొంగతనాలు చేస్తూ పోతున్నారు. గడచిన రెండేళ్లలో నగరంలో వెయ్యికి పైగా బైక్ చోరీ కేసులు నమోదయ్యాయి. కాగా వీటిలో 250 బైకులు ఇంకా దొరకలేదు. స్టైలిష్ బైకులతో పాటు రెండో తరగతి చెందిన యమహా ఆర్ఎక్స్ 100, బజాజ్ పల్సర్, రాయల్ ఎన్‌ఫీల్డ్ వంటి వాహనాల పట్ల యువతకు ఉండే ఆకర్షణ దృష్ట్యా ఈ రకం బైకులు అధికంగా చోరీ అవుతున్నట్టు తెలుస్తోంది. బైకుల దొంగతనాల్లో యువకులు, కాలేజి విద్యార్థులు ఎక్కువగా దోషులుగా ఉండడం ఆందోళన కలిగిస్తున్న అంశం. విలాసాలకు, సరదాలకు అలవాటు పడిన తమ అవసరాల కోసం ఈ విధంగా చెడు మార్గాలను అవలంబించడం వారి భవిష్యత్తుకు గొడ్డలిపెట్టుగా మారుతోందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తరచుగా కౌన్సిలింగ్ నిర్వహించవలసిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడుతున్నారు.

ఆంధ్రా, తెలంగాణ వేరు కాదు

(మొదటి పేజీ తరువాయి)

విభజించామని పేర్కొన్నారు. కులాలను కలిపే ఆలోచనా విధానం అనేది పార్టీ సిద్ధాంతమని వెల్లడించారు. ఏ ఒక్కరితో శత్రుత్వం పెట్టుకోదలుచుకోలేదని చెప్పారు. పవన్ ప్రసంగం ఆయన మాటల్లోనే.. 'నేను పెరిగింది ఎక్కువగా తెలంగాణలోనే. తెలంగాణ భావోద్వేగం నాలో ఉంది కనుకే.. తెలంగాణ అంటే చాలా ఇష్టం.. ప్రేమ.. ప్రాణం కూడా. తెలంగాణ యాస, భాష, సంస్కృతిని నా సినిమాల్లో ప్రోత్సహిస్తా. సంస్కృతికి గౌరవం ఇవ్వకపోతే ఎవరికైనా బాధ కలుగుతుంది. తెలంగాణ యాస, భాషను గౌరవించి ఉనికిని బలంగా చాటిచెప్పాలి. బతుకమ్మ, సమ్మక్క-సారలమ్మ, సదర్ ఉత్సవాలను కాపాడుకోవాలి.' 'ఆంధ్రా, తెలంగాణ వేరు కాదు.. దేశం కోసమే నా తాపత్రయం. తెలంగాణను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క నాయకుడిపై ఉంది. తెలంగాణ ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటానికి సిద్ధం. సమస్యలు తెలియజేస్తా.. పరిష్కారం చూపిస్తా. అవినీతి లేని సమాజం కోసం యువత సిద్ధం కావాలి.' 'నేను మడమ తిప్పే మనిషిని కాదు. మాట ఇస్తే తిరిగి వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు. జనసేనను వేరే పార్టీలో విలీనం చేయాల్సి వస్తే నేను మీ ముందు ఎలా ఉంటాను. 2019లో తెలంగాణలోనూ జనసేన పార్టీ పోటీ చేస్తుంది. తెలంగాణ యువత, ఆడపడుచుల ఆకాంక్షే.. జనసేన ఆకాంక్ష. తెలంగాణ ఆశయాల కోసం జనసేన నిలబడుతుంది. నాకు అండగా ఉండండి. మీ కుటుంబంలో ఒకడిగా చూడండి. నాకు పునర్ జన్మ ఇచ్చిన తెలంగాణ తల్లికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నా' అని పవన్ కల్యాణ్ అన్నారు.

'పద్మావత్'కు సుప్రీంలో మళ్లీ ఊరట!

(మొదటి పేజీ తరువాయి)

అన్ని రాష్ట్రాల్లో విడుదల చేయాల్సిందేనని ఆదేశించింది. ఆందోళనలు జరుగుతాయని చిత్రాన్ని ఆపకూడదని, ప్రజల్ని రక్షించి, ప్రశాంత వాతావరణం ఉండేలా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే అని పేర్కొంది. అయితే ఈ తీర్పును పునఃపరిశీలించమని మధ్యప్రదేశ్, రాజస్థాన్ సోమవారం పిటిషన్ దాఖలు చేశాయి. రాజ్‌పుత్ మహారాణి పద్మిని జీవితం ఆధారంగా దర్శకుడు సంజయ్‌లీలా భన్సాలీ 'పద్మావత్' సినిమాను తెరకెక్కించారు. దీపికా పదుకొణె, షాహిద్ కపూర్, రణ్‌వీర్ సింగ్ ప్రధాన తారాగణంగా నటించారు. ఇందులో తమ దేవతలాంటి పద్మిని గురించి తప్పుగా చూపిస్తున్నారని, చరిత్రను వక్రీకరించారని రాజ్‌పుత్ కర్ణిసేన కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. అయితే సినిమాను చూడకుండా, భన్సాలీ మహారాణి పద్మిని గురించి ఏం చూపించారో తెలియకుండా వారు ఇలాంటి వ్యాఖ్యలు చేయడాన్ని మరికొందరు తప్పుబడుతున్నారు.

కూతురు కావాలి

(మొదటి పేజీ తరువాయి)

కోరిక ఉండడం వేరు, అసలు కూతురనేది ఉండకూడదనే భావన వేరు. గత కొద్ది కాలంగా ఆడ పిల్ల విషయంలో విపరీత ధోరణి కొనసాగుతోంది. ఫలితంగా గడిచిన సర్వేల్లో మగవాళ్ల సంఖ్య కంటే ఆడ వాళ్ల సంఖ్య బాగా తగ్గిపోయినట్టు గణాంకాలు కూడా వెల్లడయ్యాయి. కానీ ఇప్పుడు మళ్లీ రోజులు మారుతున్నాయి. అమ్మాయి అంటే భారం అన్న భావన భారతీయ సమాజంలో క్రమంగా కనుమరుగవుతోంది. కుమార్తె కావాలని కోరుకునే వారు అంతకంతకూ పెరిగిపోతున్నారు. ఈ విషయాన్ని జాతీయ కుటుంబ, ఆరోగ్య సర్వే గణాంకాలే స్పష్టం చేస్తున్నాయి. 15 నుంచి 49 ఏళ్లలోపు వయసున్న మహిళల్లో 79 శాతం మంది తమకు కనీసం ఒక్క కూతురు అయినా ఉండాలని కోరుకుంటున్నారు. అలాగే, 15 నుంచి 54 ఏళ్లలోపు వయసున్న పురుషుల్లో తమకు కుమార్తె కావాలని ఆశిస్తున్న వారు 78 శాతం ఉండడం విశేషం. ఎస్సీ, ఎస్టీ, ముస్లింలు, గ్రామీణ ప్రజలు, ఆర్థికంగా వెనుకబడిన వారిలోని పురుషులు, మహిళల్లో మరింత బలంగా కుమార్తె కావాలన్న కోరిక ఉన్నట్టు సర్వే తెలియజేస్తోంది. 2005-06 నాటి సర్వేలో కుమార్తె కావాలన్న ఆకాంక్ష మహిళల్లో 74 శాతంగా, పురుషుల్లో 65 శాతంగానే ఉండగా, నాటితో పోలిస్తే ఇది ఇంకా పెరిగినట్టు తెలుస్తోంది. అయితే, తమకు ఓ బాబు కావాలన్న ఆకాంక్ష సైతం బలంగానే ఉంది. గ్రామీణ మహిళల్లో 81 శాతం మంది, పట్టణ మహిళల్లో 75 శాతం మంది తమకు బాబు కావాలని కోరుకుంటున్నారు.

విమానంలో సెల్ఫీకి ట్రాయ్ అనుమతి

(మొదటి పేజీ తరువాయి)

సెల్ఫీ తీసి ఫేస్ బుక్ లో పోస్ట్ చేస్తే ఆ మజాయే వేరు! సెల్ఫీ ప్రియులకు ఎన్నాళ్ల నుంచో తీరని కోరిక ఇది. కానీ త్వరలోనే సాకారం కానుంది. విమానాల్లో కాల్స్ కు, డేటా వినియోగానికి టెలికం రంగ నియంత్రణ సంస్థ ట్రాయ్ ఆమోదం తెలిపినందున ఈ సేవలు ప్రారంభించే ఆలోచనతో విమానయాన సంస్థలు ఉన్నాయి. కాకపోతే విమానాల్లో డేటా వినియోగానికి భారీగా ఖర్చు చేయాల్సి రావచ్చు. ఓ గంట పాటు డేటా వాడకానికి చెల్లించాల్సిన చార్జీ రూ.500 నుంచి రూ.1,000 వరకు ఉండే అవకాశం ఉంది. దేశీయ, అంతర్జాతీయ విమాన సర్వీసుల్లో బిజినెస్ క్లాస్ లో ప్రయాణించే వారికి ఈ సేవలు అందే అవకాశాలు కనిపిస్తున్నాయి.

మత్స్యకారులను ఎస్టీలో చేర్చేందుకు వైసీపీ సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

ఉమారెడ్డి వెంకటేశ్వరరావుతో పాటు జిల్లా వైసీపీ నాయకులు సంఘీభావం తెలియజేశారు. ఈమేరకు విజయసాయిరెడ్డి మాట్లాడుతూ జనాభా ప్రాతిపదిక ప్రకారం మత్స్యకారులకు సముచితస్థానం కల్పించాల్సినవసరం వుందన్నారు. ఎస్సీ, ఎస్టీల వలే మత్స్యకారులకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించడానికి అవసరమైన అన్ని చర్యలు చేపడతామన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్‌ను మార్పులు చేసి షెడ్యూల్ ఫిషర్‌మ్యాన్ రిజర్వేషన్ కల్పించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రాజకీయంగా మత్స్యకారులకు అవకాశాలు కల్పించాలని అన్నారు. గత ప్రభుత్వం మత్స్యకారుల బిల్లును ప్రవేశపెట్టిందని, కాని దానిని అమలు చేయడంలో నేటి ప్రభుత్వం విఫలమయిందన్నారు. రానున్న పార్లమెంట్ సమావేశాల్లో మత్యకారుల సమస్యలపై వైసీపీ గళంమెత్తనున్నట్లు తెలియజేశారు. వైసీపీ సీనియర్ నాయకులు ధర్మాన ప్రసాద్‌రావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నుకోబడిన ఒక ముఖ్యమంత్రి వర్గానికి తోలుతీస్తామనడం చరిత్రలోనే తొలిసారి అని మండిపడ్డారు. శ్రీకాకుళంలో ఎక్కువ సంఖ్యలో మత్స్యకారులు వున్నారని, ఎంతో దుర్భలమైన జీవితాలు గడుపుతున్నారన్నారు. 14కులాలు అయిన వాడబలిజ, నెయ్యిల, కేవటి, కండ్ర తదితర కులాలను ఎస్టీలో చేర్చేవరకు వైసీపీ అండగా వుంటుందన్నారు.

స్వతంత్రం వచ్చి 70 ఎళ్ళు గడుస్తున్న మత్స్యకారుల పరిస్థితి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి మాదిరిగానే వుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు వంశీకృష్ణయాదవ్, మళ్ళ విజయప్రసాద్, తైనాలవిజయకుమార్, సనపల చంద్రమౌళీ, కోలా గురువులు, జాన్‌వెస్లీ ఫక్కిదివాకర్, తిప్పలనాగిరెడ్డి, పసుపులేటి ఉషాకిరణ్, గరికిన గౌరీ, సత్తిరామకృష్ణరెడ్డి, కొండారాజీవ్ మత్స్యకార నాయకులు బుద్దా నీలకంఠం,కన్వీనర్ మూగి శ్రీరామమూర్తి, శాంతరాం మాజీ కార్పొరేటర్ పేర్ల విజయచంద్ర, కెప్టెన్ బుద్దా ఎర్రన్న, బుద్దా సత్యవతి, మూగిరాము, పీసీ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

తిరిగి ప్రారంభమైన ట్రంప్ సర్కారు పాలన!

(మొదటి పేజీ తరువాయి)

చేయడంతో చట్టరూపం దాల్చింది. దీంతో మూడు రోజుల షట్‌డౌన్‌కు తెరపడింది. సోమవారం జరిగిన సెనెట్ సమావేశంలో 81 మంది సెనెటార్లు, ముఖ్యంగా డెమోక్రాట్లు బిల్లుకు ఓకే చెప్పారు. మరో 18 మంది దీన్ని వ్యతిరేకించారు. దీంతో మూడు రోజుల పాటు షట్ డౌన్ అయిన యూఎస్ ప్రభుత్వం, మరో మూడు వారాల పాటు పాలనా పరమైన ఇబ్బందులను అధిగమించనుంది. ఈ మూడు వారాల వ్యవధిలో బిల్లలను తిరిగి చర్చించి, తుది ఆర్థిక బిల్లుకు ఆమోదం తెలపాల్సి వుందని యూఎస్ ప్రభుత్వ అధికారులు ప్రకటించారు. వచ్చే నెల 8వ తేదీ వరకూ పరిపాలన సాగుతుందని న్యూయార్క్ డెమొక్రటిక్ నేత చుక్ షుమర్ వెల్లడించారు. ఇందులో చిన్నారుల ఆరోగ్య బీమా కార్యక్రమం కూడా ఉంది. అయితే స్వాప్నికుల(డ్రీమర్స్) భద్రత అంశం ఈ బిల్లులో చేర్చలేదు. ఈ విషయంపైనే మొదటి నుంచి డెమోక్రాట్లు వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. ద్రవ్య వినిమయ బిల్లులో స్వాప్నికుల భద్రతకు సంబంధించి ఎలాంటి ప్రతిపాదనలు లేవనే కారణంతోనే డెమోక్రాట్లు మద్దతివ్వకపోవడంతో బిల్లు సెనేట్‌లో నిలిచిపోయి ప్రభుత్వం మూతపడాల్సి వచ్చింది.

మూడు రోజులుగా స్తంభించిపోయిన పరిపాలన వ్యవస్థను గాడిలో పెట్టడానికి అధికార పక్షంతో డెమొక్రటిక్ శాసనకర్తలు ఒప్పందానికి వచ్చారు. అక్రమ వలసలపై చర్చ చేపట్టడానికి ప్రభుత్వం అంగీకరించింది. దీంతో ఫిబ్రవరి 8వ తేదీ వరకు జరగాల్సిన ఖర్చులకు అనుమతించే బిల్లుకు ఇరు వర్గాలు ఆమోదం తెలిపాయి. దీంతో అమెరికా ప్రభుత్వ సేవలు పునఃప్రారంభమయ్యాయి. మంగళవారం నుంచి పూర్తిస్థాయిలో ప్రభుత్వ సేవలు ప్రారంభమవుతాయని వైట్‌హౌస్ అధికారులు తెలిపారు.

కోర్టుకెళ్లిన ఆప్ నేతలు

ఢిల్లీ: అనర్హత వేటు పడిన 20 మంది ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యేలు మళ్లీ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. లాభదాయక పదవులు చేపట్టారని వారిపై ఎన్నికల కమిషన్ సిఫార్సుల మేరకు రాష్ట్రపతి అనర్హత వేటు వేసిన సంగతి తెలిసిందే. తమను అనర్హులుగా ప్రకటించడాన్ని సవాలు చేస్తూ 20 మంది ఆప్ నేతలు కోర్టుకు వెళ్లారు. కోర్టులో మొదట దాఖలు చేసిన పిటిషన్‌ను నిన్న ఆప్ వెనక్కి తీసుకుంది. రాష్ట్రపతి ఆదేశాలను పూర్తిగా అధ్యయనం చేసిన అనంతరం మళ్లీ పిటిషన్ దాఖలు చేస్తామని నిన్న ఆప్ తరపు న్యాయవాదుల కౌన్సిల్ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఆప్ నేతలు మళ్లీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
విశాఖపట్నం సిటీ
విశాఖపట్నం
బుధవారం 24-1-2018

25న ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ సదస్సు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఏయూలో గల డాక్టర్ వైవీఎస్ మూర్తి ఆడిటోరియంలో ఈనెల 25న బీయాన్ ఎంటర్‌ప్రెన్యూర్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (బెస్ట్) కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఏయూ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ డీన్ కె.వెంకటసుబ్బయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కేంద్ర మంత్రి వైఎస్ చౌదరి ప్రారంభించనున్న ఈ కార్యక్రమంలో మంత్రి గంటా శ్రీనివా సరావు, ఎంపీ. హరిబాబు, ఉపకులపతి జి.నాగేశ్వరరావు, ఐఐటీసీ సంచాలకులు డాక్టర్ చంద్రశేఖర్ పాల్గొననున్నారని ఆయన తెలిపారు.

ఎన్ఏడీ ఫ్లైఓవర్‌పై కదలిక


సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్ఎం

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: ఎన్ఏడీ కూడలి వద్ద ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన ఫ్లైఓవర్ విషయంలో ఎట్టకేలకు ఒక కదలిక వచ్చినట్టుగా కనిపిస్తోంది.ఈ ఫ్లై ఓవర్ నిర్మాణ విషయమై రైల్వే డీఆర్ఎం ముఖుల్ శరణ్ మాథూర్ మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వుడా వీసీ బసంత్ కుమార్, విజయ నిర్మాణ్ కంపెనీ అధినేత విజయప్రసాద్ తదితరులు ఈ సమావేశానికి హాజరు కాగా పై వంతెన నిర్మాణం గురించిన పలు అంశాలను ఈ సందర్భంగా చర్చించినట్టు తెలుస్తోంది.

పాకల తొలగింపుతో ఉద్రిక్తత


గుడెసలు తొలగిస్తున్న దృశ్యం

ఎన్ఏడీ,న్యూస్‌లీడర్: ఇక్కడి రామ్మూర్తి పంతులు పేట అండర్‌పాత్ వే వద్ద గత 30సంవత్సరాలుగా నివాసం ఉంటున్న వారి ఇళ్లను ఉన్నట్టుండి తొలగించడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అక్కడ ఉన్న పూరిపాకలను తొలగించేందుకు రైల్వే పోలీసులు ఉపక్రమించగా ఆ సమయంలో స్థానికులు, రైల్వే పోలీసుల మధ్య వాదోపవాదాలు జరిగాయి. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ తమకు ఎలాంటి నివాస ప్రత్యామ్నాయం చూపించకుండా ఉన్నట్టుండి పాకలు కూల్చి వేయడం అన్యాయమన్నారు. దీని వెనుక తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే హస్తం ఉందని చెబుతున్నారు.తామంతా రెక్కాడితే గానీ డొక్కాడని జీవులమని, ఇప్పుడు ఉన్న ఇంటిని కూడా కూల్చేస్తే తాము ఇక చెట్లు కింద బతకడం తప్పితే మరో


పోలీసు బలగాలు

మార్గం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు తమలో కేవలం 50మందికి మాత్రమే మదీనాబాగ్ వద్ద ఇళ్ల కేటాయించారని, మిగిలిన వారందరికీ ఇప్పుడు నివసిస్తున్న పాలకే ఆధారమని వాపోయారు. పాకలను తొలగిస్తున్నట్టు కనీసం తమకు ముందస్తు సమాచారం కూడా లేదన్నారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం తమ చుట్టు తిరిగే నాయకులెవ్వరికీ నేడు తమ కష్టం పట్టకపోవడం అన్యాయమన్నారు. ఓట్లు వేసి గెలిపించిన ప్రజలను రోడ్డుకు లాగే సంస్కృతికి తగిన బుద్ది చెబతామంటూ హెచ్చరించారు. ఒకానొక దశలో అయితే పోలీసులు, స్థానికులకు మధ్య తోపులాటలు కూడా జరిగాయి. ఈ చర్యల్లో రైల్వే ఎడిషనల్ డివిజనల్ మేనేజర్ మరియు ఆర్కె రావు , ఏసీపీ లంక అర్జున్ , కంచరపాలెం పోలీస్ స్టేషన్ సీఐ చంద్రశేఖర్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఉన్నారు .

27న నిరవధిక సమ్మె జయప్రదం చేయండి

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మిక సంఘాల ఐక్యవేదిక


దీక్షలో మాట్లాడుతున్న జగ్గునాయుడు

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 27న చేపట్టనున్న సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు, ఏఐటియుసీ నాయకులు ఎం జగ్గునాయుడు పిలుపునిచ్చారు. జీవిఎంసీ గాంధీ విగ్రహం దరి మంగళవారం 4వ రోజు రిలేనిరహార దీక్ష చేపట్టారు.విద్యుత్ కార్మికుల సమస్య పరిష్కరించకపోతే కార్మిక సంఘాలతో పాటు అన్ని ప్రతి పక్షపార్టీలు దీక్షకు అండగా నిలుస్తాయని హెచ్చరించారు. విద్యుత్ విభాగాలు ఈయిన ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కంలలో సుమారు 23వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు గత రెండు దశాబ్దాలుగా అతి తక్కువ వేతనాలకి పనిచేస్తున్నారన్నారు. కార్మిక చట్టాల అమలుకు నోచుకోకుండా, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు సమాన పనికి సమానవేతనం నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ఈ నెల 20వ తేది నుండి దీక్షలు జరుగుతున్నాయన్నారు. ఏళ్ళ తరబడి అపరిష్కృతంగా వున్న తమ సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ ఎస్ఎస్ మూర్తి డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తెలంగాణ రాష్ట్రం మాదిరిగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. జేఏసీ కన్వీనర్ యస్. చంద్రశేఖర్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఉద్యోగికి, డిపార్ట్‌మెంట్ ఉద్యోగికి ఇచ్చే జీతంలో 10రెట్లు తేడా వుందని, దీని వల్ల తీవ్ర అసమానతలు, అంటరాని తనాన్ని ప్రభుత్వమే పెంచిపోషిస్తుందని దుయ్యబట్టారు. జనవరి 27వ తేది నుండి రాష్ట్ర కమిటీ పిలువు మేరకు నిరవధిక సమ్మెకు దిగుతామని ప్రభుత్వానికి హెచ్చరించారు. జేఏసీ ఛైర్మన్ ఎస్.ఎస్.మూర్తి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ డి. చంద్రశేఖర్, ఆర్కేఎస్వీ. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి


నినాదాలు చేస్తున్న స్కీం వర్కర్లు

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం 18వేలకు చెల్లించాలని సిఐటియు నగర కార్యదర్శి పి. మణి డిమాండ్ చేశారు. సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్(సిఐటియు) ఆధ్వర్యంలో జీవిఎంసీ గాంధీ విగ్రహం దరి ధర్నా నిర్వహించారు. ఈ మేరకు ఆమె మీడియాతో మాట్లాడుతూ పెన్షన్ మూడువేలు చెల్లించాలని, ప్రభుత్వ పథకాల్లో కొత పెట్టకూడదని అన్నారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా నిరసన తెలుపుతున్నట్లు చెప్పారు. మోడీ ప్రభుత్వం స్కీమ్‌లను నిర్వీర్యం చేస్తోందని మండిపడ్డారు. ఆరోగ్యసదుపాయాలు తదితర డిమాండ్‌లను పరిష్కరించాలని నినాదాలు చేశారు. కార్మిక వ్యతిరేక చర్యలు చేస్తున్న చంద్రబాబు, మోడీ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జగ్గునాయుడు, అంగన్‌వాడీ నాయకులు తులసీ, సూర్యకుమారి, శోభ, ఆశ నాయకులు విజయలక్ష్మి, ఆర్ఎన్‌టీపీసీ నాయకులు వి. లక్ష్మణ్, ఎంవీవీ గోపినాథ్, యస్‌యస్‌సియు నాయకులు వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

బీసీ కార్పొరేషన్ రుణాలు అందజేత


లబ్ధిదారులకు రుణాలు అందజేస్తున్న ఎమ్మెల్యే గణబాబు

ఎన్ఏడీ,న్యూస్‌లీడర్ : పశ్చిమ నియోజకవర్గం శాసన సభ్యుడు గణబాబు చేతులు మీదుగా గోపాలపట్నం క్యాంపు కార్యాల యంలో మంగళవారం మర్రిపాలెం, ఎన్ఏడీ తదితర ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన బీసీ కార్పొరేషన్ రుణాలు అందజేశారు . బీసీల అభ్యున్నతికి టిడిపి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే గణబాబు అన్నారు ఈ కార్యక్రమంలో 67వ వార్డు టీడీపీ ప్రెసిడెంట్ సమ్మి శ్రీనివా సరావు, నాయీ బ్రాహ్మణ సంఘం విశాఖ తెలుగుదేశం సిటీ అర్బన్ కార్యదర్శి నరవ పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

తక్కువ ఖర్చుతో కాలేయ మార్పిడి

- విజయవంతమైన 20 శస్త్రచికిత్సలు
- రాష్ట్రంలో తొలిసారిగా విశాఖ కేర్‌లోనే
- డాక్టర్ టామ్ చెరియన్


చికిత్స కోసం వివరిస్తున్న కేర్ సిబ్బంది

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: తక్కువఖర్చుతోనే ప్రాణభయంలేకుండా అవసరమైన ప్రతిఒక్కరూ నిశ్చింతగా కాలేయమార్పిడి శస్త్రచికిత్స చేయించుకోవచ్చునని సుప్రసిద్ధ డాక్టర్ టామ్‌చెరియన్ తెలిపారు.మంగళవారం కేర్ ఆసుపత్రిలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేర& ఆసుపత్రిలో గత రెండుసంవత్సరాలలో 20కాలేయ మార్పిడి ఆపరేషన్లు చేస్తే ఒక్కరు మినహా మిగతా 19మంది వారివారి పనులు దిగ్విజయంగా చేసుకుంటున్నారన్నారు.ఈ చికిత్సకు ప్రభుత్వాలనుంచి ధన సహాయం కోసం కేర్ ఆసుపత్రి వర్గాలు పేషెంటుకు సహాయం అందిస్తామన్నారు.మద్యంసేవించడం,ఒబిసిటీ వలన కాలేయం సమస్యలు వస్తాయన్నారు.కొత్త లివర్ అమర్చడం వలన బ్రతకరు చనిపోతారు అనే అపోహలను విడనాడాలన్నారు.వ్యాధిగ్రస్తులు మరింత సమాచారం కోసం కేర్‌ఆసుపత్రిలో సంప్రదించాలన్నారు.ఇప్పటికే శస్త్రచికిత్స చేయించుకున్న శ్రీదేవి,అఖిలేష్ కార్తికేయ,అప్పారావు,కృష్ణంరాజులు వారి పరిస్తితులను మీడియాకు వివరించారు.ఆపరేషన్ తర్వాతకూడా మునిపటివలే సంతోషంగా వారి పనులు వారు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు టి మోహన్ ఎస్ మహరాజ్,జి సత్యన్నారా యణ, ఆసుపత్రి సిఈవో అషీమ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రతిభావంతుల్ని ప్రోత్సహించండి

వీసీసీ ఛైర్మన్ సత్యకుమారి



విశాఖసిటీ, న్యూస్‌లీడర్ : ప్రతిభగల విద్యా ర్థులను ప్రోత్సహించేందుకు దాతలు ముందు కురావాలని వుడా చిల్డ్రన్ క్లబ్ ఛైర్మన్ ఎంవీ సత్య కుమారి కోరారు. మంగళవారం ఎంఎం టీసీ కాలనీ ఎల్ఐసీ క్వార్టర్‌లో వీసీసీ కార్యాలయంలో మీడియాసమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్లబ్ నిర్వహణలో వున్నవి భవానీ,వినాని నరేంద్రలు కరాటేలో ప్రతిభ కనబర్చి అంతర్జాతీయ పోటీలకు సిద్ధమ య్యారన్నారు.గత నాలుగు సంవత్సరాలుగా కరాటేలో శిక్షణపొందుతూ వివిదపోటీలలో పాల్గొని ప్రతిభకనబరిచారన్నారు.ఈసారి గాజువాక రాజీవ్‌గాంధీ ఇండోర్‌స్టేడియం గాజువాకలో ఫిబ్రవరిలో జరగబోయే అంత ర్జాతీయపోటీలలో పాల్గొంటున్నారన్నారు.తల్లిదండ్రులు రోజు కూలీలుగా జీవనం సాగిస్తుండటం వలన దాతలెవరైనా దనసహాయం చేయగలరని కోరారు.సహాయం చేయ దలిచిన దాతలు 9966641065 నెంబరుకు సంప్రదించ గలరని తెలిపారు.

'ట్రావెన్‌కోర్' ఆయుర్వేదకు
ఎన్ఏబీహెచ్ గుర్తింపు


గుర్తింపు పత్రం చూపిస్తున్న అంజనీకుమార్

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: ఆయుర్వేద పంచకర్మ వైద్యంలో పేరుగాంచిన ట్రావెన్‌కోర్ ఆయుర్వేద విశాఖ బ్రాంచ కు నేషనల్ అక్రిడేషన్ బోర్డు ఫర్ హాస్పటల్స్ అండ్ హెల్త్‌కేర్ ప్రొవైడర్స్ (ఎన్ఏబిహెచ్) గుర్తింపు లభించడం ఆనందాయకమని సంస్థ చీఫ్ ఆపరే టింగ్ ఆఫీసర్ అంజనీకుమార్ తెలియజేశారు. దసపల్లా హిల్స్ ప్రాంతంలో వున్న సంస్థ కార్యాలయంలో మంగళ వారం నిర్వహించిన మీడియా సమావే శంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో పంచకర్మ క్లినిక్‌లను నిర్వహిస్తూ వైద్యంలో అనుక సేవందిస్తూ ప్రజాదారణ పొందిందన్నారు. వైద్య చికిత్సలు, నాణ్యతా ప్రమాణాలు, రక్షణ పరం గా తీసుకుంటున్న చర్యలును పరిశీ లించి ఈ గుర్తింపు లభించిన్నారు. గత నెలలో హైదారా బాద్‌లోని మదీనా గూడ బ్రాంచ్‌గాను నేషనల్ అక్రిడే షన్ బోర్డు ఫర్ హాస్పిటల్ అండ్ హెల్త్‌కేర్ ప్రొవెడర్స్ గుర్తింపు లభించినట్లు వివరించారు. ఈ సమావేశంలో డాక్టర్ రాంబాబు పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసమే ఈ ఆశ్రమం

రామకృష్ణ మిషన్ ఆశ్రమం అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ స్వామి అభిరామ నందజీ

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: విభిన్న ప్రతిభవంతుల పిల్లల్లో మేదాశక్తి పెంపొందించేవిధంగా వారి తల్లిదండ్రుల్లో మానసిక స్థైర్యం నింపేవిధంగా ఉచితంగా వివిధ సేవలందిస్తున్నట్లు రామకృష్ణ మిషన్ ఆశ్రమం అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ స్వామి అభిరామ నంద జీ తెలియజేశారు. నగరంలో బీచ్‌రోడ్డు దరి మా శారద సెరిబ్రాల్ పాల్సీ క్లినిక్ అండ్ లెర్నింగ్ సెంటర్ ఫర్ చిల్డ్రన్ బిల్డింగ్‌ను ఆయన ప్రారంభించారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ వివిన్న ప్రతిభావంతులకు ప్రత్యేక ఏర్పాటు చేసిన ఈ సౌకర్యాలకి హెచ్‌పీసీఎల్ (సిఎస్ఆర్) ఫండ్స్‌లో అందించిన 38.5 లక్షల విరాళం ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఈడీ ప్రసాద్‌రావు, డీజీఎం రాజారావులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇక్కడ ప్రత్యేక పిల్లల కోసం హైడ్రో థెరపీ, శ్యాండ్ థెరఫీ, స్టిమూలేషన్, ఎక్సర్‌సైజ్, జిమ్, స్విమింగ్ తదితర సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు, ఎవరైనా వీటిని ఉపయోగిం చుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌పీసీఎల్ డీజీఎం రాజారావు, ఈడీ జీఎస్‌వీఎస్‌ఎస్ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.



కంచరపాలెం మెట్టు బ్రిడ్జిపై వున్న స్వతంత్ర సమర యోదుడు నేతాజీ విగ్రహం ఏర్పాటు ఎట్టకేలకు జరిగింది. గతంలో రోడ్డుప్రమాదంలో విరిగిపోయిన ఈ విగ్రహాన్ని పున:ప్రారంభించారు సుభాష్ చంద్ర బోస్ (నేతాజీ) జయంతి సందర్భంగా ఈ విగ్రహాన్ని మంగళ వారం ఎమ్మె ల్యే పీజీవీఆర్ గణబాబు ప్రారంభించి పూలమాల లు వేసి నివాళులు అర్పించారు.

-న్యూస్‌లీడర్, దాబాగార్డెన్స్

ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి


సుభాస్ చంద్రబోస్ చిత్రపటానికి పూలదండ వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: సుభాస్ చంద్రబోస్ ఆశయాలకు అనుగుణంగా యువత ముందుకు నడవాలని స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు సురాడ అప్పారావు అన్నారు. మంగళవారం సంస్థ ఆవరణలో సుభాస్ చంద్రబోస్ జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా సుభాస్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు డీఎస్. అగర్వాల్, చింతపల్లి పోతరాజు, ఎం.ఎస్.ఎన్.పాత్రుడు,అప్పలకొండ, మహిళలు పాల్గొన్నారు.

సుప్రీం కోర్టు తీర్పును అమలు చేయాలి


పెన్షనర్ల సమావేశంలో మాట్లాడుతున్న బిటీ.మూర్తి

ఎన్ఏడి,న్యూస్‌లీడర్: ఏపీ ఆర్పీఏ రాష్ట్ర కమిటీ పిలుపు నిచ్చిన డిమాండ్స్ డే సందర్భంగా మంగళవారం విశాఖ పీఎఫ్ ఆఫీస్ మర్రిపాలెం ఉడకాలనీలో ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి సం ఘం జిల్లా గౌంవాధ్యక్షులు బిటి మూర్తి అధ్యక్షత వహించారు. ప్రభుత్వ ఉదాసీన వైఖరిని తీరు ఖండించారు. కావాలనే ప్రభుత్వం తప్పదారి పట్టిస్తుందన్నారు అందరూ ఐక్యంగా ఉద్యమిం చాల న్నారు. ఈ నెల 7,8 తేదీలో ఢిల్లీలో ఏపీఆర్పీఏ నిర్ణయించిన ధర్నాలో ఎక్కు వ మంది పాల్గొనాలని పిలుపునిచ్చారు . కనీస పెన్షన్ ఆరు వేల ఐదొం దల నుంచి అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం హైయర్ పెన్షన్, మెడికల్ సదుపాయం భార్యాభర్తలకు కల్పించాలని పేర్కొ న్నారు .తదనం తరం వినతపత్రం పీఎఫ్ ఆఫీసు అధికారికి సమర్పిం చారు.ఈ కార్యక్రమం లో పెన్షనర్ల అధ్యక్షుడు బిటీ మూర్తి ప్రెసిడెంట్ కృష్ణారావు జనరల్ సెక్రెటరీ సుధాకరరావు కోశాధికారి సూర్యప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు .

నేతాజీని ఆదర్శంగా తీసుకోవాలి


నివాళులర్పిస్తున్న విద్యార్థులు

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: స్వాతంత్ర సమరయోదుడు నేతాజీ జయంతి వేడుకలు పురస్కరించుకుని నరగంలో బీచ్‌రోడ్డులో ఆయన విగ్రహానికి పలువురు నివాళులు అర్పించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. ఆయన చేసిన సేవలు, పోరాటాన్ని గుర్తుతెచ్చుకున్నారు. ఆయన ధైర్యసాహసాలు, దేశభక్తి పిల్లలు, నేటి యువత అలవరుచుకోవాలని నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎం. నాగేంద్ర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీంద్రరాజు, శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ విద్యార్థులు, ఎన్‌సీసీ విద్యార్థులుతో పాటు వింగ్ కమాండర్ 6(ఏ) ఎయిర్ వింగ్ ఎన్‌సీసీ ఆదిత్యప్రకాష్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

పద్మావతి చిత్రం విడుదల తక్షణమే ఆపాలి

సిద్దరాజ్ సింగ్, మహారాణీప్రతాప్ పౌండేషన్ అధ్యక్షుడు


ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు

విశాఖసిటీ, న్యూస్‌లీడర్: దేశచరిత్రను వక్రీకరిస్తూ తమ దేవత పద్మావతి ఇతివృత్తాన్ని తప్పుగా చిత్రీకరించిన పద్మావతి చిత్రాన్ని తక్షణమే నిలిపివేయాలని మహారాణీప్రతాప్ పౌండేషన్ అధ్యక్షుడుసిద్దరాజ్‌సింగ్ డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా ఆందోళనలకు కారణమైన పద్మావతి సినిమా నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ రాజ్‌పుత్ సంఘటన్, భజిరంగదళ్, విశ్వ హిందూపరిషత్,ఆర్ఎస్ఎస్,మహారాణీప్రతాప్ పౌండేషన్ సంయుక్తంగా సోమవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ర్యాలీ నిర్వహించి నినాదాలు చేసిన అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదేవత పద్మావతి కథను కొంతబాగం మాత్రమే చిత్రీకరించి మిగతా భాగం సినిమాలో చూపించకపోవడంతో ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్తున్నాయని తక్షణమే చిత్రప్రదర్శనను నిలిపివేయాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో అధికసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

విజ్ఞతపై విమర్శలా!

నరసింహన్ గవర్నర్‌గా వచ్చినకాలం అత్యంత సంక్షోభభరితమైనది. అప్పటి కాంగ్రెస్ నాయకత్వమే ఆయన దక్షతను చూసి గవర్నర్‌గా నియమించింది. ఉమ్మడి రాష్ట్రంలో అనిశ్చితి నెలకొని ఉండేది. చట్టబద్ధ పాలనకు అనేక రూపాలలో సవాళ్ళెదురయ్యాయి. సీమాంధ్ర పాలకవర్గాల బాధ్యతారహిత వైఖరి పరిస్థితిని మరింత దిగజార్చింది. అయినప్పటికీ కేంద్రం రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాన్ని కొనసాగనిస్తూనే, ఎంతో నేర్పుగా విభజన సాగించడం వెనుక గవర్నర్ సలహా సూచనలు లేవంటే నమ్మలేం. నరసింహన్ దక్షతను గుర్తించినందువల్లనే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా ఆయననే గవర్నర్‌గా కొనసాగిస్తున్నది. రాష్ట్రపతి మాదిరిగానే గవర్నర్ కూడా ప్రజాప్రభుత్వాన్ని గౌరవిస్తూ, పరిపాలనను సజావుగా పాలన సాగనివ్వాలనేది రాజ్యాంగ కోవిదులు ఎవరైనా అంగీకరిస్తారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి- అనేకమంది గవర్నర్లలో-తమ రాజ్యాంగ పరిమితులను గుర్తించి గవర్నర్ పదవికి వన్నె తెచ్చిన వారున్నారు, రాష్ట్ర ప్రభుత్వాన్ని చీకాకు పరిచి అప్రతిష్ఠ పాలైన వారూ ఉన్నారు. వర్తమాన రాజకీయాలను గమనిస్తే- అరుణాచల్‌ప్రదేశ్ గవర్నర్‌గా ఉన్న జేపీ రాజ్‌ఖోవా వివాదాస్పదంగా వ్యవహరించి పదవీ భ్రష్టులయ్యారు. ఆదర్శప్రాయంగా వ్యవహరించే వారిని గుర్తించదలుచుకుంటే, మన గవర్నర్ నరసింహన్ అగ్రగణ్యులుగా నిలుస్తారు. అనేక సవాళ్ళ మధ్య గవర్నర్ పదవిని చేపట్టిన నరసింహన్ అత్యంత చతురతో పదవిని నిర్వహించడమే కాకుండా, రాజ్యాంగ విలువలను గౌరవించే సంస్కారవంతుడిగా ప్రశంసలను అందుకుంటున్నారు. గవర్నర్‌గా పెద్దరికాన్ని ప్రదర్శించకుండా ప్రజా ప్రభుత్వానికి అండదండలు అందిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వినూత్న కార్యక్రమాల పట్ల ఆసక్తి ప్రదర్శించినా, లోటుపాట్లు ఏమైనా ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నా, ఆయనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలనే దుర్బుద్ధి ఇసుమంత కూడా కానరాదు. రాష్ట్ర సంక్షేమం, ప్రజా శ్రేయస్సు పరమావధిగా వ్యవహరించే కేసీఆర్ వంటి ముఖ్యమంత్రికి, రాష్ట్ర గవర్నర్‌గా నరసింహన్ సరైన జోడీగా దొరకడమనేది చరిత్రలో అరుదుగా కనిపించే అద్భుతమని అంగీకరించకతప్పదు. ఈ వాస్తవాన్ని జీర్ణించుకోలేని కొందరు నాయకులు గవర్నర్‌ను బదనాం చేయడానికి బట్టకాల్చి మీదేయడం వారి అల్పత్వాన్నే సూచిస్తున్నది. ఏ రాష్ట్రంలోనైనా ప్రజా ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టిన గవర్నర్లను రాజ్యాంగవేత్తలు, రాజకీయ నాయకులు తప్పు పడుతరు. కానీ ఇందుకు భిన్నంగా మన ప్రతిపక్ష నాయకులు కొందరు రాష్ట్ర ప్రభుత్వానికి సహకరిస్తున్నందుకు గవర్నర్‌పై బురద చల్లడం హాస్యాస్పదంగా ఉన్నది. అతివేగంగా నిర్మితమవుతూ, దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందుతున్న కాళేశ్వరం ప్రాజెక్టును ఇటీవల గవర్నర్ నరసింహన్ సందర్శించారు. అప్పటికే కేసీఆర్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ను చూసి ఉన్న గవర్నర్ ఈ పర్యటన సందర్భంగా ప్రశంసలు కురిపించారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌ను, మంత్రి హరీశ్‌రావునే కాకుండా, ఈ మహాయజ్ఞంలో భాగస్వాములైన అధికారులను, ఇంజినీర్లను, కార్మికులను అభినందిస్తూ, ఇదొక సమిష్టి కార్యక్రమమని కూడా అన్నారు. కార్మికుల ను స్వయంగా పలుకరించి, వారికి తగిన వసతులు సమకూర్చారనేది ధ్రువపరచుకున్నారు. ఈ మాత్రం దానికి ప్రతిపక్షనేతలు గవర్నర్‌పై నిప్పులు చెరుగడం సభ్యత అనిపించుకోదు. గతంలోనూ కొందరు ప్రతిపక్షనేతలు రాజ్‌భవన్‌కు వెళ్ళి రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించారు. గవర్నర్‌కు వినతి పత్రం సమర్పించడంలో తప్పేమీ లేదు. కానీ గవర్నర్ తమ ఆరోపణలను నోరు మూసుకొని వినాలే తప్ప మాట్లాడకూడదనటం విచిత్రం. గవర్నర్‌కు ప్రతిపక్ష నేతల ఆరోపణల్లో ఏవైనా సందేహాలు తలెత్తితే నివృత్తి చేసుకోవాలనుకోవడం తప్పా? తమ ఆరోపణల్లో బలం ఉంటే ప్రతిపక్షాలు అదే విషయాన్ని గవర్నర్ గౌరవానికి భంగం కలుగని రీతిలో ఒకటికి పదిసార్లు చెప్పవచ్చు. గవర్నర్ పదవి ప్రతిపక్షాల ముందు నోరు విప్పకూడదనేంతటి నామమాత్రమైనదే అయితే, మరి రాష్ట్ర ప్రభుత్వంపై చర్య తీసుకోమని విజ్ఞప్తి చేయడంలో హేతుబద్ధత ఏమిటి? రాష్ట్రపతి కానీ, గవర్నర్ కానీ తమ దగ్గరికి వచ్చిన వారిని అన్ని విషయాలు అడిగి తెలుసుకుంటారు. రాజ్యాంగంపైనా, రాజకీయాల్లోనూ ప్రాథమిక పరిజ్ఞానం ఉన్న వారెవరూ గవర్నర్ నరసింహన్ వ్యవహారసరళిని తప్పుపట్టరు. నరసింహన్ గవర్నర్‌గా వచ్చినకాలం అత్యంత సంక్షోభభరితమైనది. అప్పటి కాంగ్రెస్ నాయకత్వమే ఆయన దక్షతను చూసి గవర్నర్‌గా నియమించింది. ఉమ్మడి రాష్ట్రంలో అనిశ్చితి నెలకొని ఉండేది. చట్టబద్ధ పాలనకు అనేక రూపాలలో సవాళ్ళెదురయ్యాయి. సీమాంధ్ర పాలకవర్గాల బాధ్యతారహిత వైఖరి పరిస్థితిని మరింత దిగజార్చింది. అయినప్పటికీ కేంద్రం రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాన్ని కొనసాగనిస్తూనే, ఎంతో నేర్పుగా విభజన సాగించడం వెనుక గవర్నర్ సలహా సూచనలు లేవంటే నమ్మలేం. నరసింహన్ దక్షతను గుర్తించినందువల్లనే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా ఆయననే గవర్నర్‌గా కొనసాగిస్తున్నది. రాజకీయాలకు అతీతంగా తీసుకున్న విధాన నిర్ణయమిది. రెండు రాష్ట్రాల మధ్య విభజన సమస్యలు ఉన్న నేపథ్యంలో గవర్నర్ పాత్రకు మరింత ప్రాధాన్యం ఏర్పడ్డది. కేంద్ర రాష్ట్రాల మధ్య వారధిగా నిలువడంలోనూ, ఇరు రాష్ట్రాలను సముదాయించడంలోనూ గవర్నర్ ఎంతో విజ్ఞతను ప్రదర్శిస్తున్నారు.

ఈ బంధం ఎంత కాలం?

ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఆరు రోజుల పర్యటన కోసం శని వారం న్యూఢిల్లీ వచ్చినప్పుడు ఆయనకు ఘన స్వాగతం లభించింది. ప్రొటోకాల్ పక్కనపెట్టి విమానాశ్రయానికి వెళ్లడమే కాదు... ఆయనను గాఢంగా హత్తుకుని తన అభిమానాన్ని చాటుకున్న ప్రధాని నరేంద్ర మోదీ తీరును గమనిస్తే పాతికేళ్ల క్రితం మొదలైన ఇరు దేశాల బంధమూ ఏ స్థాయికి చేరుకుందో అర్థమవుతుంది. సరిగ్గా ఆరు నెలలక్రితం అంటే జూలై మొదటివారంలో మోదీ ఇజ్రాయెల్ పర్య టనకు వెళ్లినప్పుడు కూడా ఈ మాదిరి స్వాగత సత్కారాలే లభించాయి.




మన ప్రధాని ఒకరు ఇజ్రాయెల్ పర్యటించడం అదే మొదటిసారి కాగా, ఇజ్రాయెల్ ప్రధాని ఇక్కడకు రావడం పదిహేనేళ్ల తర్వాత ఇది రెండోసారి. మోదీ జూలై పర్యటన సందర్భంగా వ్యవసాయం, జల సంరక్షణ, నవీకరణ రంగాల్లో సహకార ఒప్పందాలు కుదిరాయి. అవన్నీ వెనువెంటనే చకచకా కదిలాయి. ఇండో ఇజ్రా యెల్ వ్యవసాయ పథకం కింద మన దేశంలో 35 ఎక్సలెన్స్ కేంద్రాలు ప్రారం భించాలని నిర్ణయించగా వాటిలో 20 ఇప్పటికే పనిచేయడం ప్రారంభించాయి. తీవ్రమైన నీటి కొరత ఎదుర్కొంటున్న ఇజ్రాయెల్‌లో జల సంరక్షణ విధానాలను అభివృద్ధి చేసి అందులో ఉత్తమ సాంకేతికతను సాధించిన శాస్త్రవేత్తలు మన దేశంలో నీటి కరువు అధికంగా ఉన్న ప్రాంతాల్లో వినియోగపడగల పథకాలకు తుదిరూపం ఇస్తున్నారు. నవీకరణ రంగానికి సంబంధించినంత వరకూ వ్యవ సాయం, జల సంరక్షణ, ఆరోగ్యం అంశాల్లో ఇరు దేశాలకూ చెందిన 36 ఔత్సాహిక పరిశ్రమలకు అనుమతులు లభించాయి. ఇందుకోసం ప్రత్యేక నిధిని ఏర్పాటుచేసి ఏడాదికి చెరో 40 లక్షల డాలర్లు చొప్పున అయిదేళ్లపాటు కేటాయించాలని తాజాగా నిర్ణయించారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యాన్ని ఇప్పుడున్న 500 కోట్ల డాలర్ల స్థాయి నుంచి మరింత పెంచుకోవాలన్న ఉద్దేశం రెండు దేశాలకూ ఉంది. వాణిజ్య రంగంలో భారత్ భాగస్వాముల్లో ఇజ్రాయెల్ స్థానం 38. వివిధ అరబ్ దేశాలు మొదటి 15 ర్యాంకుల్లో ఉన్నాయంటే ఇజ్రాయెల్‌తో మన వాణిజ్యం ఎంత తక్కువగా ఉన్నదో అర్థమవుతుంది. అయితే ఆయుధాలు, రక్షణ రంగానికి సంబం ధించిన ఇతర కొనుగోళ్లకు సంబంధించినంత వరకూ ఇజ్రాయెల్‌దే అగ్ర స్థానం. ఇజ్రాయెల్ నుంచి ఏటా వంద కోట్ల డాలర్ల విలువైన ఆయుధాలు, ఇతర రక్షణ పరికరాలు మన దేశం కొనుగోలు చేస్తున్నది. ఇతర రంగాల్లో సైతం వాణిజ్యం ఈ స్థాయికి విస్తరించాలన్నది రెండు దేశాల ఆలోచన. దాన్ని దృష్టిలో పెట్టుకునే నెత న్యాహుతో పాటు భారీ పారిశ్రామికవేత్తల బృందం మన దేశం వచ్చింది. అయితే ఇజ్రాయెల్‌తో మన సంబంధాలు సంక్లిష్టమైనవి. రెండు దేశాల మధ్య నెలకొన్న సంబంధాలను 'స్వర్గంలో కుదిరిన పెళ్లి'గా నెత న్యాహు అభివర్ణించడం మాటెలా ఉన్నా దాని పర్యవసానాలు కూడా తక్కువేమీ కాదు. ఎందుకంటే ఇజ్రా యెల్‌కు అరబ్ దేశాలతో ససేమిరా కుదరదు. ఇరాన్ ఇజ్రాయెల్ మధ్య పచ్చగడ్డేస్తే భగ్గున మండు తుంది. ఇక పాలస్తీనా సమస్య ఉండనే ఉంది. ఇజ్రా యెల్‌తో సంబంధాలు బలపడేకొద్దీ అరబ్ దేశాలతో, ఇరా న్‌తో మనకున్న సంబంధాలపై అవి తీవ్ర ప్రభావం కలగజేస్తాయని, ఇది మంచిది కాదని దౌత్య నిపుణులు చాన్నాళ్లుగా హెచ్చరిస్తున్నారు. మన చము రు దిగు మతుల్లో అరబ్ దేశాల వాటా 50 శాతం. సహజవాయువు అవసరాల్లో 85 శాతం ఆ దేశాల నుంచే లభిస్తుంది. అలాగే గల్ఫ్ సహకార మండలి (జీసీసీ)తో మన వాణిజ్యం 15000 కోట్ల డాలర్లు మించి ఉంది. మన దేశానికి చెందిన 80 లక్షల మంది యూఏఈ, సౌదీ అరేబియా, ఖతార్, కువైట్, బహ్రైన్ దేశాలకు వలస పోయి అక్కడ ఉపాధి పొందుతున్నారు. సాధారణంగా అయితే ఒక దేశంతో సంబంధాలు మరో దేశంతో ఉన్న సంబంధాలను దెబ్బతీస్తాయని భావించ నవసరం లేదు. తైవాన్‌తో మనకున్న సంబంధాలు చైనాతో ఉన్న సంబంధాలకు అడ్డు రాలేదు. అలాగే చైనాపాకిస్తాన్ మైత్రి భారత్ చైనా సంబంధాలపై ప్రభా వం చూపడం లేదు.

> ఇజ్రాయెల్‌తో పశ్చిమాసియాకు, ఇరా న్‌కు ఉన్న వైరం నేపథ్యం వేరు. 1947లో ఇజ్రాయెల్ ఆవిర్భావం తమ ప్రయోజనాలకు భంగకరమని ముస్లిం ప్రపంచం భావిస్తోంది. జర్మనీలో యూదుల వేధింపును 1938లో మహాత్మాగాంధీ తీవ్రంగా ఖండించినా యూదుల కోసం ఇజ్రాయెల్ ఏర్పరచాలన్న ప్రతిపాదనను ససేమిరా అంగీకరించలేదు. అరబ్‌ల మనసు గెల్చుకుని, వారి ఇష్టంతో మాత్రమే అలాంటి ప్రయత్నం చేయాలని చెప్పారు.

అయితే ఇజ్రాయెల్‌తో పశ్చిమాసియాకు, ఇరాన్‌కు ఉన్న వైరం నేపథ్యం వేరు. 1947లో ఇజ్రాయెల్ ఆవిర్భావం తమ ప్రయోజనాలకు భంగకరమని ముస్లిం ప్రపంచం భావిస్తోంది. జర్మనీలో యూదుల వేధింపును 1938లో మహాత్మా గాంధీ తీవ్రంగా ఖండించినా యూదుల కోసం ఇజ్రాయెల్ ఏర్పరచాలన్న ప్రతిపాదనను ససేమిరా అంగీకరించలేదు. అరబ్‌ల మనసు గెల్చుకుని, వారి ఇష్టంతో మాత్రమే అలాంటి ప్రయత్నం చేయాలని చెప్పారు. స్వాతంత్ర్యానంతరం కూడా మన దేశం ఆ మార్గాన్నే ఎన్నుకుంది. 1947లో ఇజ్రాయెల్ ఏర్పాటైనప్పుడు భారత్ గట్టిగా వ్యతిరేకించింది. మరో రెండేళ్లకు ఐక్యరాజ్యసమితిలో దానికి సభ్యత్వం ఇవ్వడాన్ని కూడా అంగీకరించలేదు. పాలస్తీనా ప్రజానీకంపై ఇజ్రాయెల్ దాడులు చేసిన ప్పుడల్లా వాటిని మన దేశం ఖండిస్తూనే ఉంది. అమెరికా తన దౌత్య కార్యాలయాన్ని వివాదాస్పద జెరుసలేంకు తరలించాలని నిర్ణయించడాన్ని వ్యతిరేకిస్తూ గత నెలలో ఐక్యరాజ్యసమితి అత్యవసర సమావేశం తీర్మానించినప్పుడు సైతం మన దేశం దానికి మద్దతునిచ్చింది. ఇటీవలికాలంలో అమెరికా అరబ్ ఇజ్రాయెల్ దేశాల మధ్య లోపాయికారీగా సాన్నిహిత్యం పెరగడాన్ని, ముఖ్యంగా పర్షియన్ జలసంధిలో ఇరాన్ యుద్ధ నౌకల కదలికపై నిఘాకు అవసరమైన గూఢచార డ్రోన్‌లను సౌదీ అరేబియాకు ఇజ్రాయెల్ సరఫరా చేయడాన్ని గమనిస్తే పశ్చిమాసియా మునుపటిలా లేదని, అక్కడ సమీకరణాలు మారుతున్నాయని అవగతమవుతుంది.

అటు చైనా తలపెట్టిన వన్ బెల్ట్ వన్ రోడ్ (ఓబీఓఆర్)ను ఇజ్రాయెల్ స్వాగతించడాన్ని, సిరియాకు వ్యతిరేకంగా అల్ కాయిదా, ఐఎస్‌ల సాయం తీసుకోవడానికి అది ప్రయత్నించడాన్ని మన దేశం వ్యతిరేకించింది. ఈ పరిస్థితుల్లో ఇజ్రాయెల్ ఆశిస్తున్నట్టు ఇరు దేశాల సంబంధాలూ వ్యూహాత్మక స్థాయికి చేరడం ఏమేరకు సాధ్యమో, అసలు ప్రస్తుత సంబంధాల పరిధి, పరిమితి ఏమిటో రాగలకాలంలో తేటతెల్లమవుతుంది.

బుద్ధుడు సందేశాలు



శాంతిని పొందిన వారి జీవితం ధన్యం

సార విహీనమైన అహంభావ ప్రదర్శన ఆగినప్పుడే సంపూర్ణ శాంతి లభ్యమవుతుంది. ధర్మాన్ని అర్థం చేసుకొన్నవాడు ధన్యుడు. తోటి ప్రాణులకు అపకారం చేయనివాడు ధన్యుడు. ఉద్రేకాల నుంచి విముక్తి పొందినవాడు, దోషాలను అధిగమించినవాడు ధన్యుడు. స్వార్థాన్ని, అహంభావాన్ని జయించిన వానికే పరమానందం ప్రాప్తిస్తుంది. అటువంటివాడే బుద్ధుడు. ధన్యుడు, పరిపూర్ణుడు, పవిత్రుడు అవుతాడు. జ్ఞానోదయమైనాక బుద్ధుడైన సిద్ధార్థుడు ఏడు దినాలపాటు ఏకాంతంగా మోక్షానందాన్ని అనుభవించాడు. ఆ సమయంలో తపుసా, భల్లికా అనే ఇద్దరు వర్తకులు సమీపం నుంచి వెళుతూ ఆ మహాత్ముని చూశారు. ఆయనలోని శాంత గాంభీర్యాన్ని చూసి ఆకర్షితులై వచ్చారు. వినయపూర్వకంగా సమీపించి, గౌరవ పురస్సరంగా అటుకులు, తేనె ఆయనకు సమర్పించారు. బుద్ధుడైనాక ఆ మహాత్ముడు అరగించిన తొలి ఆహారం ఇదే. బుద్ధుడు వారికి మోక్ష మార్గాన్ని ఉపదేశించాడు. వారిద్దరు తలవంచి బుద్ధుని పాదాలకు మోకరిల్లి, మేము బుద్ధునికి, ధర్మానికి శరణాగతులమవుతున్నామని చెప్పారు. తపుసా, భల్లికా ఆవిధంగా బుద్ధునికి ప్రథమ శిష్యులయ్యారు.

సిద్ధార్థునకు జ్ఞానోదయమైనాక రావిచెట్టు కింద విశ్రాంతి తీసుకొంటూ ఈవిధంగా అన్నాడు. ఏకాంత సుఖంలో సత్యవాణి చెవి సోకిన వాని జన్మ ఆత్మ సంయమనం పాటించి, అందరిపట్ల దయజూపుతూ, మంచిని పెంచుతూ ఆనందించే వాడెంత ధన్యుడో! ఇంద్రియ భోగాలు త్యజించి, ఉద్రేకాలు విడిచి, శాంతిని పొందిన వానిజీవితమే ధన్యం. ఇంకా నేను, నాది అనే అహంకారాన్ని , గర్వాన్ని విసర్జించిన వాని ఆనందం ఎంత ఉత్కృష్టమైనదో వర్ణనాతీతం గదా!

అతి లోతైన నిజాన్ని నేను గుర్తించాను. అది చాలా ఉదాత్తమైనంది, శాంతినిచ్చేది, కాని అర్థం చేసుకొనడమే కష్టం. ఎందుకంటే అధిక సంఖ్యాకులైన జనులు ప్రపంచ విషయాలపట్ల ఆకర్షితులై, ఆసక్తితో వాటిలో మునిగి తేలుతుంటారు. వాటిలోనే ఆనందం పొందుతారు. అలాంటి విషయ భోగి నా సిద్ధాంతాన్ని అర్థం చేసుకోలేడు. అతనికి తన అహంకారంలోనే సుఖం కనిపిస్తుంది.

దిన ఫలాలు

బుధవారం -24-1-2018

మేషం: కుటుంబసభ్యులతో ఆనందంగా గడుపుతారు. సంఘంలో ఆదరణ లభిస్తుంది. ప్రముఖుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. పరీక్షలలో నిరుద్యోగులు విజయం .

వృషభం: ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి. వాహనం నడిపేటప్పుడు నిర్లక్ష్యం తగదు. భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవాలి. కోపతాపాలకు దూరంగా ఉండాలి.

మిథునం: బంధువులతో కలిసి ఆనందంగా గడుపుతారు. వివాదాలకు దూరంగా ఉండాలి. ప్రయాణాలలో కొత్త మిత్రులు పరిచయమవుతారు. పనులు నిదానంగా పూర్తిచేస్తారు.

కర్కాటకం: చిన్ననాటి మిత్రులను కలుసుకోవడంతో సంతోషంగా ఉంటారు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

సింహం: ఆర్థికలావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది. విందు వినోదాలలో పాల్గొంటారు. గృహనిర్మాణ ఆలోచనలు అనుకూలిస్తాయి.

కన్య: ఉద్యోగాలలో ఎదురైన ఆటంకాలు కొంతవరకు తొలగిపోతాయి. మిత్రుల నుంచి సహాయసహకారాలు పొందుతారు. ఆర్థికపరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది.

తుల: మిత్రులతో ఏర్పడిన విభేదాలను పరిష్కరించుకుంటారు. ముఖ్యమైన పనులలో జాప్యం ఎదురైనా చివరికి పూర్తి చేస్తారు. సన్నిహితుల సహాయంతో పరిష్కరిస్తారు.

వృశ్చికం: వృత్తి, వ్యాపారాలలో అనుకూలంగా ఉంటుంది. సంఘంలో గౌరవం దక్కుతుంది. కొత్తమిత్రులు పరిచయం, సహాయసహకారాలు అందుతాయి.

ధనస్సు: ఉద్యోగులకు స్థానమార్పిడి అవకాశం. వివాదాలకు దూరంగా ఉండాలి. స్థిరాస్తి వివాదాలు పరిష్కారమై లబ్దిపొందుతారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

మకరం: కొత్త ప్రయత్నాలలో ముందడుగు వేస్తారు. ఆర్థికలావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. ఇంటర్వ్యూలలో నిరు ద్యోగులు విజయం సాధిస్తారు. ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

కుంభం: ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. దూరప్రాంతాల నుంచి అందిన ఓ వార్త కుటుంబంలో ఆనందం కలిగి స్తుంది. వివాదాలకు దూరంగా ఉండాలి. ఉల్లాసంగా గడుపుతారు.

మీనం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ప్రముఖులను కలుసుకుంటారు. సోదరుల నుంచి ధన, వస్తులాభాలు పొందుతారు. శుభకార్యాలలో పాల్గొంటారు.

ఆరోగ్యం

క్యాన్సర్ ముప్పు పెంచవు



మన ఆహారంలో కొన్ని మార్పులు చేసుకోవడం వల్ల రొమ్ముక్యాన్సర్ వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ముందుగా ఆహార పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి నిపుణులు చెబుతున్నారిలా.

- ఆలివ్‌నూనెకున్న గుణాలు రొమ్ముక్యాన్సర్ వచ్చే అవకాశాల్ని తగ్గిస్తాయి. తాజాగా చేసిన ఓ అధ్యయనంలో రోజూ నాలుగు టేబుల్ స్పూన్ల ఆలివ్ నూనె చేర్చుకోవడం వల్ల ఈ క్యాన్సర్ వచ్చే ముప్పు 68 శాతం తగ్గుతుందని తేలింది. అలాగే 3500 మహిళల మీద చేసిన మరో అధ్యయనం కూడా ఇంచు మించు ఇలాంటి ఫలితాలే చెప్పింది. రోజూ కనీసం ఒకటిన్నర టేబుల్‌స్పూన్ల ఆలివ్‌నూనె చేర్చుకున్నా క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని చాలామటుకూ తగ్గించుకోవచ్చు.
- ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు ఎక్కువగా ఉండే చేపలూ, వాల్‌నట్లూ, గింజలను ఆహారంలో చేర్చు కోవాలి. వీటికి రోగనిరోధక శక్తి పెంచే లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. అవి పరోక్షంగా క్యాన్సర్ వచ్చే తీవ్రతను తగ్గిస్తాయి.
- ఎక్కువగా శాకాహారం తినడం వల్ల రొమ్ము క్యాన్సర్ వచ్చే ముప్పు తగ్గుతుందట. వాటిలో అధికంగా ఉండే యాంటీఆక్సిడెంట్లూ, పీచు దీనికి ముఖ్య కారణం. క్యాబేజీ, క్యారెట్, క్యాలీఫ్లవర్, ఉల్లి, వెల్లుల్లి, పుట్టగొడుగుల్లో కూడా క్యాన్సర్‌ను నిరోధించే పోషకాలుంటాయి. అయితే చక్కెర స్థాయులు ఎక్కువగా ఉండే అరటిపండ్లూ, అనాస, మామిడి వంటి వాటిని దూరంగా ఉంచాలి.
- సోయాలో ఉండే ఈస్ట్రోజెన్ క్యాన్సర్ వచ్చే అవకాశాల్ని పెంచుతుందన్న అపోహ ఉంటుంది. అయితే రోజూవారి ఆహారంలో కాస్త సోయా చేర్చుకోవడం మంచిదేనని చెబుతున్నారు నిపుణులు. సోయాతో తయారు చేసే ప్రాసెస్డ్ ఆహారానికి దూరంగా ఉండాలి.

చరిత్రలో ఈరోజు 24



1924 : స్వాతంత్ర్య సమరయోధుడు, నిజాం విమోచన పోరాటయోధుడు కాటం లక్ష్మీనారాయణ జననం.

1950 : జనగణమన గీతాన్ని జాతీయ గీతం గా భారత ప్రభుత్వం స్వీకరించింది.

1950 : రాజ్యాంగ పరిషత్తు చివరి సమావేశం జరిగింది.

1980 : పాత తరానికి చెందిన నటుడు. హాస్యం, క్రౌర్యం, శోకం లాంటి అన్ని పాత్రలలో రాణించిన ముదిగొండ లింగమూర్తి మరణం.

1981 : తొలితరం నటీమణులలో ప్రసిద్ధులైన చిత్తజల్లు కాంచనమాల మరణం.

2005 : తెలుగుదేశం పార్టీ నాయకుడు పరిటాల రవి మరణం.

2011 : ప్రముఖ సంగీతకారుడు, భారత రత్న గ్రహీత భీమ్‌సేన్ జోషి మరణం.

1966 : సుప్రసిద్ధ అణు శాస్త్రవేత్త హోమీ జహంగీర్ భాభా మరణం. (30 అక్టోబర్ 1909 - 24 జనవరి 1966) ఒక భారతీయ అణు భౌతికశాస్త్రవేత్త, అతను భారత అణుశక్తి కార్యక్రమం అభివృద్ధిలో ముఖ్యపాత్ర వహించారు మరియు భారతదేశం యొక్క అణు కార్యక్రమం యొక్క పితామహుడిగా భావించబడతారు. భాభా ఒక ప్రముఖ కుటుంబంలో జన్మించారు, తద్వారా ఆయన దిన్షా మానెక్‌జీ పెటిట్, మహమ్మద్ అలీ జిన్నా, హోమీ భాభా మరియు దోరబ్ టాటాతో సంబంధం కలిగి ఉన్నారు. ఆయన ఆరంభ విద్యను బొంబాయి పాఠశాలలో మరియు రాయల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్సు వద్ద పొందిన తరువాత, అతను మెకానికల్ ఇంజనీరింగ్ అభ్యసించటానికి కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం యొక్క కైస్ కళాశాలకు హాజరైనారు. మెకానికల్ ఇంజనీరింగ్ పొందిన తరువాత, మ్యాథమెటిక్స్ ట్రిపోస్‌ను పూర్తి చేయడానికి పాల్ డిరాక్ వద్ద అభ్యసించారు. ఈ మధ్యలో, అతను కావెండిష్ లేబరేటరీలో. ఫౌలర్ వద్ద సిద్ధాంతపరమైన భౌతికశాస్త్రంలో డాక్టరేట్ కొరకు పనిచేస్తూ ఇక్కడ పనిచేశారు.

ఈ సమయంలో, ఆయన కాస్మిక్ కిరణాల యొక్క శోషణగుణం మరియు ఎలక్ట్రానుల ధారాళ ఉత్పత్తిలో బలమైన పరిశోధనను చేశారు. తరు వాత, ఆయన కాస్మిక్ (విశ్వాంతరాల) కిరణాల ప్రవాహం సిద్ధాంతాల మీద విస్తారంగా ఆమోదించబడిన పరిశోధనాల క్రమాన్ని ప్రచురించారు. భాభా భారత దేశంలో సెలవలకు వచ్చినప్పుడు ప్రపంచ యుద్ధం ఆరంభమయ్యింది. యుద్ధం ముగిసే వరకూ భారతదేశంలో ఉండడానికి నిశ్చయించుకున్నాడు.

తిరుమల చరితామృతం

వసతులు దేవస్థానమే కల్పించింది



ఆమంచి సుధాకర శాస్త్రి గారితో నాకు అది వరకు పరిచయం లేదు. గుంటూరులో ఆయన ఆలయం చూడటానికి వెళ్లినప్పుడు, కాకతాళీ యంగా ఆయన హాబీగా చాలా కాలంగా చేస్తున్న పరిశోధనల గురించి వివరించడం, కొన్ని పరికరాలు కొనుక్కొనే సావకాశం వుంటే ఎంతైనా చేయడానికి అవకాశం వుందనీ, తన స్తోమతకు మించి ఈ విషయాలపై తన సొంత డబ్బు 10 లక్షలకు పైగా ఖర్చు చేయడం జరిగిం దనీ.. కొత్త పరిశోధన శాలకు పెట్టుబడులు పెట్టే తాహతు తనకు లేదనీ,కాని ఎవరైనా పెట్టుబడికి సహాయం చేస్తే తప్పక మంచి ఫలితాలు సాధించి మన ప్రాచీన శాస్త్రాలపై ప్రజలకు నమ్మకం కల్గించవచ్చనీ చెప్పారు. ఆయన తపన నాకు అర్థమయింది.

నేను తిరుమల తిరుపతి దేవస్థానాల సలహాదారుగా వుండటంతో, ఈ విషయాలు పరిశీలించి, సహాయం చెయ్యవలసిందిగా దేవస్థానం వారికి సూచించాను. హైదరాబాద్‌లో తిరుమల తిరుపతి దేవస్థానాలకు బేగంపేట విమానాశ్రయం అవతలివైపు ఏడున్నర ఎకరాల స్థలంలో చాలా భవనాలు-అందులో వేదాంతవర్ధనీ కళాశాల వుంది. ఆ స్థలం, భవనాలు నేను కార్యనిర్వహణాధికారిగా వుండగానే, రామకృష్ణ మఠం నుండి 12 లక్షలకు కొని, హనుమాన్ దేవాలయం వరండాలో నడుపుతున్న వేదాంత వర్ధనీ కళాశాలను, అక్కడకు మార్చడం జరిగింది. ఈ వివరాలు నాహంకర్తాలో ఒక పూర్తి వ్యాసంలో విపులంగా రాశాను) అక్కడ ఖాళీ భవనాలు వుంటే ఈ కార్యక్రమం కొనసాగించడానికి దేవస్థానం వారు వెసులుబాటు చేయవచ్చు. టీటీడీ కార్యనిర్వహణాధికారి శ్రీ ఐ.వై.ఆర్. కృష్ణారావు గారికి విషయం వివరిస్తే, ఆయన చాలా పెద్ద మనస్సుతో వెంటనే ఆమోదం తెలిపి,ఆ భవన సముదాయంలో ఖాళీగా వున్న రెండు భవనాలు మాత్రమే కాక, ఎన్నో ఏళ్లుగా ఖాళీగా పడివున్న మూడు వసతిగృహాలు, పాడుపడి వ్యర్థ పదార్థాలతో నిండిన ఒక షెడ్డును కూడా బాగు చేయించి ఇస్తామన్నారు.

తిరుమల దేవస్థానం వారి ఉత్సాహం చూసి, శాస్త్రిగారు, స్వామి ఆదేశంగా భావించి, తన వ్యాపకాలన్నీ వదిలి హైదరాబాద్ రావడానికి సిద్ధమయ్యారు. కొందరు ఐఏఎస్ అధికారులు, కొందరు ఐపీఎస్, అధికారులు, కొందరు పారిశ్రామికులు, శాస్త్రజ్ఞులతో శ్రీమహర్షి వేదవిజ్ఞాన సంస్థ ప్రారంభమై వీరందరూ పాలనమండలిలో సభ్యులుగానూ, అందులో దేవస్థానాల కార్యనిర్వహణాధికారి,అధ్యక్షులు కూడా సభ్యులుగా ట్రస్టు ప్రారంభమయింది. అందులో నలుగురు పూర్వ తిరుమల కార్యనిర్వహణాధికారులు కూడా సభ్యులు. దీనికి అధ్యక్షుడిని నేను, ప్రముఖ శాస్త్రవిజ్ఞాన రక్షణ సంస్థల సంచాలకులు, మద్రాసు ఐఐటీ, హైదరాబాదు విశ్వవిద్యాలయాల సభ్యత్వం తో ఒక శాస్త్రజ్ఞుల కమిటీ, పూర్వ (విశ్రాంత సంచాలకులు) ప్రముఖ శాస్త్రవేత్త డా.రాఘవన్ గారి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది.

గత మూడు సంవత్సరాలుగా ఈ వ్యవస్థ దేవస్థానాల కాలేజీ ఆవరణలో పని ప్రారంభించి, గణనీయ ప్రగతిని సాధించిందని చెప్పాలి. నానో రాగి, నానో టంగ్స్ టన్, నానో సత్తులాంటి పదార్థాలు కనుగొనటం జరిగింది. స్వచ్ఛతలోనూ, నాణ్యతలోనూ, ఉత్పత్తి ఖర్చులలోనూ ప్రపంచంలోని తర సంస్థలన్నింటితో పోటీ పడగల సామ ర్థ్యం తేవచ్చునన్నది నిర్ధారణకు వచ్చింది. ఈ సంస్థ చేసిన పరిశోధనలు, తయారుచేసిన లోహాలు, ఎప్పటికప్పుడు శాస్త్రజ్ఞులు, వారి వారి పరిశోధనాశాలలో పరీక్షించి, నిర్ధారణ చేయడం.. ఈ సంస్థ చేసిన కృషికి, కేంద్రప్రభుత్వ శాస్త్ర విభాగం వారు దేశ స్థాయిలో ఇచ్చి సంస్థ సంచాలకులు డా.ఆమంచి బాల సుధాకరశాస్త్రి గారిని సత్కరించారు. కాలేజీ ఆవరణలో దాదాపు ఒక ఎకరంలో వనమూలికలు, ఔషధాలు పెంచి, కావల్సిన ఆకులు, పసరులు ఇక్కడే ఉత్పత్తి చేసుకొనే ఏర్పాటు జరిగింది. మరమ్మతులు చేసిన షెడ్డులో, ఒక ప్రయోగశాల, ఉత్పత్తిశాల ఏర్పాటు చేసి, ప్రయోగాలకు కావాల్సిన ఉత్పత్తులు జరుగుతున్నాయి. టీటీడీ వారు నిధులివ్వాలని, హైదరాబాదులోని ప్రముఖ శాస్త్రవేత్తలతో ఒక కమిటీని నియమించారు.ఈ సంస్థ కార్యకలాపాలు సమీక్షించి, అవసరాలు నిర్ధారించి, దేవస్థానం ఎటువంటి సహాయం చేస్తే బాగుంటుందో సూచ నలిచ్చింది ఈ కమిటీ, కాని వారి సలహాల ప్రకారం దేవస్థా నాల నుండి నిధులు రాలేదు. వసతులు మాత్రం దేవస్థానం వారు పూర్తిగా కల్పించారు. శాస్త్ర పండితులు, శాస్త్రజ్ఞులు నెల జీతాలకు, ఆఫీసు ఖర్చులకు, పరిశోధన ఖర్చులకు, దాతల మీదనే ఆధారపడే సందర్భం ఇంతవరకు నడిచింది. ఈ సంస్థ తయారుచేసిన పదార్థాలు, తాగునీటి పరిశుభ్రత (చాలా తక్కువ ఖర్చుతో) సౌరశక్తి ఉత్పత్తి చాలా తక్కువ ఖర్చుతో, నాణ్యమైన వ్యవసాయానికి కావాల్సిన ఎరువులు తక్కువ ఖర్చుతో తయారుచేయగల అవకాశాల మీద ఇప్పుడు పరిశోధనలు జరుగుతున్నాయి.

సంచలన వార్తాపత్రిక లీడర్ అనకాపల్లి

విశాఖపట్నం

బుధవారం 24-1-2018

మీ సేవ నిర్వాహకులపై ప్రభుత్వ వైఖరి సరికాదు

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య సందానకర్తగా పలు ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేవిధంగా సేవలందిస్తున్న మీ సేవా నిర్వాహకులపై ప్రభుత్వం పెత్తనం చెలాయించేవిధంగా వ్యవహరించడం సరికాదని బీఎస్‌పీ నాయకుడు సూదికొండ మాణిక్యాలరావు అన్నారు. మీ సేవా నిర్వాహకులకు మా పార్టీ నుంచి పూర్తి మద్దతు ఉంటుందన్నారు.

ఆర్డీవో కార్యాలయం ముందు స్కీం వర్కర్ల ధర్నా

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల్లో పనిచేస్తున్న స్కీం వర్కర్లకు కనీస వేతనం 18వేలు ఇచ్చేవిధంగా బడ్జెట్‌లో ప్రకటించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నాగశేషు అన్నారు. మంగళవారం సీఐటీయూ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సీపీఎం కార్యాలయం దొడ్డి రామునాయుడు భవనం నుంచి నెహ్రూచౌక్ జంక్షన్ మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా నాగశేషు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన పథకం, ఐకేపీ, సెకండ్ ఏఎన్‌ఎం, 104, 108 వంటి కార్మికులకు కనీస వేతనాలుగానీ, ఉద్యోగ భద్రతగానీ ప్రభుత్వం కల్పించలేదన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ, రిటైర్మెంట్ సౌకర్యాలు కల్పించాలన్నారు. పథకాల నిర్వహణకు బడ్జెట్‌ను పెంచి ప్రభుత్వమే నేరుగా నాణ్యమైన సరుకులు పంపిణీ చేయాలన్నారు. ఈ పథకాలను ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదన్నారు. ఈ పథకాలను పనిచేసే కార్మికులకు ప్రభుత్వం ఇన్సూరెన్స్‌ను అమలు చేయాలన్నారు. అర్హులైన వారికి ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. పారితోషకాల స్థానంలో జీతాలు నిర్వహించి అమలు చేయాలన్నారు. పథకాలలో పనిచేసే వివిధ రంగాల కార్మికులకు యూనిఫామ్స్ ఇవ్వాలని, మహిళా కార్మికులకు ప్రసూతి సెలవులు ఇవ్వాలని, బకాయిలు, వేతనాలు తక్షణమే చెల్లించి, ప్రతీ నకాలంలో బిల్లులు చెల్లించాలన్నారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రలక్ష్మి, వరలక్ష్మి, మరిడిదమ్మ, ఎస్.అరుణ, సీపీఎం నాయకులు ఎ.బాలకృష్ణ, మళ్ల సత్యనారాయణలు ఆందోళనకు మద్దతు తెలిపారు.


ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నాచేస్తున్న స్కీంవర్కర్లు


మాట్లాడుతున్న అధికారులు


ఖాళీగా ఉన్న కుర్చీలు

సాదాసీదాగా మండల సమావేశం

మాడుగుల, న్యూస్‌లీడర్:
మండల కేంద్రం మాడుగులలో మంగళవారం ఉదయం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఓంద్రు గంగమ్మ అధ్యక్షతన ఎంపీడీవో ఎస్.డేవిడ్ రాజు, తహశీల్దార్ లోకవరపు రామారావు, వైస్ ఎంపీపీ పెరుమాళ్ల వెంకటరావు ఆధ్వర్యంలో మండల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా మండల పరిషత్ కార్యాలయంలో పనిచేసి హఠాత్తుగా మృతి చెందిన సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్లా చనిపోయిన కారణంగా సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు కలిసి రెండు నిముషాలు మౌనం పాటించారు. మూడు నెలల ఒక్కసారి జరిగే ఈ సమావేశానికి పూర్తి స్థాయిలో సర్పంచులు, ఎంపీటీసీలు హాజరుకాలేదు. అధికారులు మాత్రమే హాజరయ్యారు. పది గంటలకు ప్రారంభం కావలసిన సమావేశం 11.30 గంటలకు ప్రారంభం కాలేదు. దీంతో మొక్కుబడిగా సమావేశం జరిగింది. ఆఫీసు సూపరింటెండెంట్ డెవిడ్ బెరక్యా 28 పంచాయతీలకు సంబంధించి బడ్జెట్‌పై రాబడి ఖర్చులను ప్రజాప్రతినిధులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు, ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న కళ్ల డాక్టర్‌ను పెందుర్తి ఎందుకు బదిలీ చేశారని, విజన్ సెంటర్‌ను కె.కోటపాడుకు ఎందుకు మార్చాల్సి వచ్చిందని వైద్యాధికారులను ప్రశ్నించారు. త్వరలో కళ్ల డాక్టర్ ఏర్పాటు చేస్తామని వైద్యాధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు ఉందూరు దేముడు, బొడ్డపాటి శ్రీరామ్మూర్తి, గండి దేవీ, గండి దేవీ, కిముదు రమణమ్మ, రాగిని అచ్చియ్యమ్మ, సీహెచ్ కళ్యాణ చక్రవర్తి, మహ్మద్ ఆలీ, సర్పంచులు మైచర్ల సన్యాసిరావు, కె.కళ్యాణరాజు, నాయన సత్యనారాయణ పాల్గొన్నారు.

గవరపాలెం గైరమ్మ సంబరాన్ని విజయవంతం చేయాలి

అనకాపల్లిటౌన్, (న్యూస్‌లీడర్):
ఈ నెల 27వ తేదీ శనివారం జరిగే ఉత్తరాంధ్రలో ప్రఖ్యాతి గాంచిన గవరపాలెం శ్రీ గౌరీపరమేశ్వరుల మహోత్సవాన్ని జయప్రదం చేసేందుకుగాను అశేష జనవాహిని తరలిరావాలని ఉత్సవ కమిటీ చైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు, కమిటీ ప్రతినిధులు కొణతాల వెంకట వరప్రసాద్, కొణతాల కృష్ణంరాజు, కొణతాల మురళీకృష్ణ, కొణతాల బాబూరావు, పెంటకోట వెంకట సత్యనారాయణ, పీవీ రమణ, దాడి కృష్ణ, మద్దాల శంకరరావు, సూరిశెట్టి నర్సింగరావు, కె.మహలక్ష్మినాయుడు, బి.భూలోకనాయుడు కోరారు. స్థానిక భీశెట్టి అప్పారావు కల్యాణ మండపంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 133సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ఉత్సవాన్ని ఏటా వర్తక ప్రముఖులు, పోలీసులు, ప్రజల సహకారంతో ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం మరింత ఘనంగా నిర్వహించేందుకు గాను ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. దీనిలో భాగంగానే ఆహూతులను అలరించేందుకు గాను భారీ స్టేజి ప్రోగ్రాంలను ఏర్పాటు చేశామన్నారు. దీనిలో భాగంగా పల్లపువీధి బంగ్లావద్ద రారండోయ్ వేడుకచూద్దాం, మనోహరనాయుడు విగ్రహంవద్ద పార్కుసెంటర్ రామరావణ యుద్ధం, పార్కుసెంటర్ బీకాం రామునాయుడు ఇంటివద్ద రాజ్యలక్ష్మి వారిచే బుర్రకథ, కొణతాల శివరామయ్య ఇంటివద్ద జోరుగు హుషారుగా డ్యాన్స్ షో, సత్తెమ్మతల్లి గుడివద్ద పాతాళభైరవి బుర్రకథ, అలాగే సుంకరమెట్ట జంక్షన్‌వద్ద దూమ్స్ దూమ్స్, విల్లూరి జోగినాయుడువీధిలో పరేషాన్ రా డ్యాన్స్ షో, గవరపాలెం కరెంటు ఆఫీసువద్ద డబుకు డబుకు డప్పులే, మనోహర ఆర్కేడ్ ఐసీఐసీఐ బ్యాంకువద్ద జయహో జనతా, చింతావారివీధివద్ద వెన్నెల ఆర్కెస్ట్రా, రింగురోడ్డు వినాయకుని గుడివద్ద బుర్రకథ, రింగురోడ్డు జంక్షన్ రైల్వేస్టేషన్‌రోడ్డులో డ్యాన్స్ హంగామా వంటి భారీ స్టేజి ప్రోగ్రామ్స్, అలాగే పలు ప్రదర్శనలతో పాటుగా నేలవేషాలు,బండి వేషాలు,తప్పిటగుళ్లు, సాముగరిడీలు, అలాగే అర్ధరాత్రి 12గంటలకు రింగురోడ్డు సెంటరు వద్ద మందుగుండు సీతారామయ్య భారీ బాణసంచా పేలుడు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కొణతాల ప్రసాద్, కొణతాల చంద్ర, బుద్ధ భూలోకనాయుడు, కాండ్రేగుల వాసు, కాండ్రేగుల విస్సు, దాడి కృష్ణ,పీవీ రమణ తదితరులు పాల్గొన్నారు.



గవరపాలెం గౌరీ పరమేశ్వరులు, పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

చీడికాడలో మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

చీడికాడ, న్యూస్‌లీడర్: మండలంలోని అప్పలరాజుపురంలో మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు ఆధ్వర్యంలో మంగళవారం మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బాణ సంచాలు కాల్చి స్వీట్లు పంచుకొని కేక్ కట్ చేసి ఈ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమం అనంతరం రామానాయుడు మాట్లాడుతూ తాతా ఎన్టీఆర్ వారసత్వం, తండ్రి చంద్రబాబునాయుడు వారసత్వం లోకేష్ రాజకీయాల్లో మరింత ముందుకెళ్లాలని, రాష్ట్ర ప్రజలకు ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. రాబోయే రోజులలో లోకేష్ ముఖ్యమంత్రిగా ఆంధ్ర రాష్ట్రానికి సేవలందించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కుప్పు కళావతి, టీడీపీ అధికార ప్రతినిధి రెడ్డి సన్యాసినాయుడు, మండలపార్టీ అధ్యక్షుడు పేరా కొండబాబు, మాజీ జెడ్పీటీసీ పోతల రమణమ్మ, గ్రామాలలో సర్పంచులు, టీడీపీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


కేకు తినిపిస్తున్న కళావతి

బోస్ విగ్రహాన్ని ఆవిష్కరించిన గంటా


మాట్లాడుతున్న మంత్రి గంటా

కశింకోట, న్యూస్‌లీడర్ :
కశింకోట మేజర్ పంచాయతీలో గల స్టేట్‌బ్యాంకు వద్ద గల పదమటమ్మ ఆర్చి నుంచి రైల్వేస్టేషన్‌కు పోయే రోడ్డులో దేశ నాయకులు సుభాస్ చంద్రబోస్ విగ్రహాన్ని మంగళవారం మంత్రి గంటా శ్రీనివాసరావు చేతులమీదుగా మంగళవారం ఆవిష్కరించారు. కాసుల దేవ అప్పారావు, అమ్మాజీ దంపతుల జ్ఞాపకార్థం కుమారులు భాస్కరరావు, శ్రీనివాసరావు, ఉమామహేశ్వరరావు, గరగ నీలవేణి ఆర్థిక సహకారంతో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి గంటా మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ దేశానికి చేసిన సేవలను వివరించారు. స్వాతంత్ర్యం కోసం బ్రిటిషువారితో పోరాటం చేసిన నాయకుడని అన్నారు. గతంలో ఇదే రోడ్డులో స్వామి వివేకానంద విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేశారు. మరో అతిథి గంగయ్య సుబ్రహ్మణ్యం, కాళహస్తి, కటకం లక్ష్మణరావు, బి.సత్యనారాయణ, బొడ్డు రమేష్, బొడ్డు శ్రీనివాసరావు, సర్పంచ్ తిరుపోట్ల నాగేశ్వరి, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ సిదిరెడ్డి శ్రీనివాసరావు, పంచదార్ల సూరిబాబు, శిష్టి అప్పారావు, ఏదుర అప్పలరాజు, ప్రశాంత వర్మ తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 15 నాటికి ఐఎస్ఎల్ పూర్తి చేయాలి

సబ్బవరం,న్యూస్‌లీడర్:
జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ మంగళవారం సబ్బవరం తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ మరుగుదొడ్ల లక్ష్యాలను ఫిబ్రవరి 15 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. లక్ష్యానికి సహకరించకపోతే సంక్షేమ పథకాల కోత విధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి.రామారావు, ఎంపీడీఓ బాబూరావు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

గోవాడ చక్కెర కర్మాగారానికి అండగా ఉంటా

రాష్ట్ర సుగర్ కేన్ కమిషనర్ సాహూ సుందర్

చోడవరం, న్యూస్‌లీడర్:
గోవాడ చక్కెర కర్మాగారంలోని రైతులు, కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేసి వారికి అండగా ఉంటానని రాష్ట్ర సుగర్ కేన్ కమిషనర్ సాహూ సుందర్ అన్నారు. సోమవారం రాత్రి గోవాడ చక్కెర కర్మాగారాన్ని సందర్శించారు. ఫ్యాక్టరీ అంతా పరిశీలించిన అనంతరం ఫ్యాక్టరీ అతిథి గృహంలో మాట్లాడుతూ ఫ్యాక్టరీ సమస్యలపై ఒక అవగాహన చేసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. తాను ఈ నెల 17న బాధితులు చేపట్టానని, చక్కెర కర్మాగారాలపై కొద్ది రోజులలో అవగాహన చేసుకొని వాటి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయడంతో పాటు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం ద్వారా అనుమతులను మంజూరు చేయిస్తానన్నారు. ఫ్యాక్టరీలో వేజ్‌బోర్డు 2013 నుంచి అమలు చేయకపోవడం వల్ల కార్మికులకు నష్టం వాటిల్లిందని, ఎన్ఎంఆర్‌లను రెగ్యులర్ చేయాలని గత 2001 నుంచి కారుణ్య నియామకాల ద్వారా భర్తీ చేసిన పోస్టులన్నీ వోచర్ పేమెంట్ విధానంలో నియమించారని, గత 25ఏళ్లగా 394మంది కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని, వారిని ఎన్ఎంఆర్ కార్మికులుగా గుర్తించాలని యూనియన్ నాయకుడు శరగడం రామునాయుడు కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ కార్మికులు, యాజమాన్యం కోరిన కోర్కెలన్నీ ప్రభుత్వంపై ఎటువంటి ఆర్థిక భారం లేకుండా కర్మాగారం భరిస్తుందని తెలపడం వల్ల, వీటి పరిష్కారం పట్ల ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. చాలా మంది కార్మికులకు షేరుధనం ఉన్నందున కలిసి పనిచేయడం అభినందనీయమన్నారు. అనంతరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు మాట్లాడుతూ ప్రభుత్వపరంగా పాలకవర్గ నుంచి గాని ఎటువంటి అనుమతులు కావాలన్నా తీసుకొచ్చేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.


మాట్లాడుతున్న కమిషనర్ సాహూ సుందర్

చోడవరం నియోజకవర్గంలో ఎటువంటి పరిశ్రమలు లేకపోవడంతో పాటు అనేక వేల మంది సన్న రైతులకు జీవనాధారంగా గోవాడ సుగర్స్ ఉందని, దీనిని అందరూ సంయుక్తంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. చైర్మన్ గూనూరు మల్లునాయుడు మాట్లాడుతూ కొత్తగా రెండు పంచదార గొడౌన్లు నిర్మించడం వలన ఆరు లక్షల బస్తాలు నిల్వచేయగలమని, అయితే మొలాసిస్ కేవలం 12వేల టన్నులు నిల్వ చేసేందుకు ట్యాంకులున్నాయని, ఏటా 32వేల టన్నులు మొలాసిస్ దిగుబడి అవుతుందని, కొత్త మొలాసిస్ ట్యాంకులను నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని కోరారు. గోవాడ సుగర్స్ కార్మికులందరికి గుర్తింపు కార్డులు అందజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎండీ కేఆర్ విక్టర్ రాజ్, తాండవ, ఏటికొప్పాక ఎండీలు సన్యాసినాయుడు, వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ కేన్ కమిషనర్ సత్యనారాయణ, ఫ్యాక్టరీ అధికారులు, కార్మిక నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

నేతాజీకి ఘన నివాళి

మాడుగుల, న్యూస్‌లీడర్:
మండలంలోని కేజేపురం మెయిన్‌రోడ్డులో మంగళవారం ఉదయం నేతాజీ 121వ జయంతి వేడుకలు కేజేపురానికి చెందిన నేతాజీ స్కాలర్స్ 2007 - 2008 సంవత్సరంలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థుల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు జాతీయ గీతాలను ఆలపించి సర్పంచ్ పెంటకోట అప్పారావు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం విద్యార్థులకు బిస్కెట్ల ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నేతాజీ స్పాన్సర్స్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం జనవరి 26 రిపబ్లిక్ డే రోజున నేతాజీ తీర్థ మహోత్సవాన్ని నిర్వహించడానికి నిర్ణయించుకున్నామని, అలాగే విద్యార్థులచేత కబడ్డీ పోటీలు, ముగ్గుల పోటీలు, క్విజ్ పోటీలు, డిబెట్ కాంపిటేషన్ ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులు అందజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాపేటి నారాయణమ్మ, గోవింద, కాళ్ల సూరిబాబు, కాళ్ల శ్రీనివాసరావు, రాపేటి రామకొండలరావు మాస్టారు, కాళ్ల అప్పలనాయుడు, వీజేపీ అప్పారావు, ఆదారి మహాలక్ష్మి, కేజేపురానికి గ్రామ పెద్దలు, యువకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.


నేతాజీకి నివాళులర్పిస్తున్న దృశ్యం

మాడుగులలో...
సుభాస్ చంద్రబోస్ యూత్ క్లబ్ గౌరవ అధ్యక్షులు దంగేటి సూర్యారావు ఆధ్వర్యంలో నేతాజీ జయంతి మంగళవారం నిర్వహించారు. అనంతరం నేతాజీ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సయ్యపురెడ్డి సత్యనారాయణ, కుదుం సూకరాజు, రెడ్డి కొండబాబు, పైలా చిన్నారావు, దామోదరరావు పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు


పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న జగదీష్

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
రాష్ట్ర పంచాయతీరాజ్, తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను విశాఖ రూరల్ జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా స్థానిక గవరపాలెం పార్కు సెంటర్‌వద్ద పేదలకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీ కార్యకర్తల సంక్షేమంకోసం పాటుపడలేదని, టీడీపీ కార్యకర్తల కోసం నారా లోకేష్ ఒక నిధిని ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పొలిమేర నాయుడు, కోట్ని రామకృష్ణ, దొడ్డి జగదీశ్వరరావు, కొణతాల తులసి, చదరం శివఅప్పారావు, బొద్దేడ మురళి, దూలం రామప్రసాద్, శరగడం శివఅప్పారావు, కర్రి మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పరవాడ: రాష్ట్ర పంచాయతీరాజ్, ఐటీశాఖా మంత్రి నారా లోకేష్ జన్మదినం పురస్కరిం చుకొని స్థానిక జనవ తారక రామ కాలనీ సామాజిక భవ నంలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారా యణమూర్తి కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచారు. ఈ కార్య క్రమంలో పెందుర్తి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బండారు అప్పలనా యుడు, ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, జెడ్పీటీసీ పైల జగన్నాథరావు, పీలా శ్రీనివాసరావు, ఆర్ఈసీఎస్ ఛైర్మన్ కొటాన అప్పా రావు, మండల టీడీపీ అధ్యక్షుడు బొండా సన్నిదేముడు, ఆహార భద్రత మండలి సభ్యుడు పైల సన్యాసిరాజు, టీడీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

వేడుకగా అమర్‌నాథ్ జన్మదినోత్సవం

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
అనకాపల్లి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త గుడివాడ అమర్‌నాథ్ జన్మదిన వేడుకలు పూడిమడకరోడ్డులోగల వైసీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అమర్ కేక్‌కట్‌చేసి అందరికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు అమర్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు దంతులూరి దిలీప్‌కుమార్, గొర్లి సూరిబాబు, జాజుల రమేష్, సూరిశెట్టి రమణ అప్పారావు, ఆళ్ల నాగేశ్వరరావు, మళ్ల బుల్లిబాబు, భీశెట్టి జగన్, కార్యకర్తలు పాల్గొన్నారు.


కేక్‌కట్ చేస్తున్న అమర్‌నాథ్

అనకాపల్లి మరో అమ్మలాంటిది

ఉత్తమ జర్నలిస్టు అవార్డు గ్రహీత యాజులు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
అనకాపల్లి నాకు మరో అమ్మ లాంటిదని అరుణసాగర్ ఉత్తమ జర్నలిస్టు అవార్డు గ్రహీత సీఎస్ఎస్ యాజులు అన్నారు. యాజులు ఉత్తమ అవార్డు అందుకున్న నేపథ్యంలో అనకాపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక వివేకానంద చారిటబుల్ ట్రస్టు హాలులో అనకాపల్లి పాత్రికేయులు, ప్రముఖ వైద్యులు కె.విష్ణుమూర్తి, కె.సత్యవతి, మున్సిపల్ మాజీ చైర్మన్ కడిమిశెట్టి రాంజీ, అనకాపల్లి ఫిల్మ్ సొసైటీ అధ్యక్షుడు తమ్మన సుబ్బారావు తదితరులు యాజులు దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా యాజులు మాట్లాడుతూ తాను గతంలో అనకాపల్లిలో కేవలం 15 నెలలు మాత్రమే పనిచేశానని, అయినా అనకాపల్లితో ఎంతో అనుబంధం ఏర్పడిందన్నారు. ఇక్కడ పనిచేసినన్ని రోజులు ఇక్కడి వారంతా తనకు ఎంతో సహకరించారన్నారు. అలాగే మా ఇద్దరి ఆడపిల్లలుకూడా ఇక్కడే జన్మించారని, అందుకే అనకాపల్లి అంటే నాకు రెండవ అమ్మలాంటిదన్నారు. అలాగే ఉత్తరాంధ్ర అంటే ఉద్యమాలకు పేరొందిన్నారు. ప్రముఖ వైద్యులు, వివేకానంద చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు కె.విష్ణుమూర్తి, కె.సత్యవతిలు మాట్లాడుతూ ఏ వృత్తి అయిన సమాజ శ్రేయస్సు కోసమేనని ముఖ్యంగా పాత్రికేయ వృత్తి అనేది సమాజంలో అత్యంత కీలకమైనదన్నారు. నిష్పక్షపాతంగా, నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసే పాత్రికేయులకు ఎల్లప్పుడు గుర్తింపు ఉంటుందన్నారు. అరుణ్‌సాగర్ అవార్డు గ్రహీత యాజులు, వారి సతీమణి తమకు సుపరిచితమే అన్నారు. వారి పిల్లలకు తానే పురుడు పోసానని సత్యవతి తెలిపారు. అటువంటి వ్యక్తికి మంచి అవార్డు రావడం, వారిని సత్కరించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. యాజులును స్ఫూర్తిగా తీసుకొని ఇక్కడి పాత్రికేయులు మంచి కథనాలు రాసి ఇటువంటి అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. పాత్రికేయులకు తమవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. అనకాపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శిలు రాపర్తి వెంకటరావు, మళ్ల భాస్కరరావుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు కన్నాజీ మాస్టారు, వెంపలి శివప్రసాద్, ఆదారి దేవకి, మద్దాల కృష్ణారావు, కన్నప్పారావు, మద్దాల రాంబాబు, వీవీ రమణ, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు తిమ్మాపాత్రుని రమేష్, గ్రేటర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దాడి వెంకటరావు, పాత్రికేయులు ఎస్.సీతారామ్, కృష్ణంరాజు, దాడి కృష్ణ, కె.జగన్నాథరావు, డి.రామచంద్రరావు, రవ్వా శ్రీను తదితరులు పాల్గొన్నారు.


యాజులును సత్కరిస్తున్న పాత్రికేయులు, ప్రముఖులు

వృద్ధులకు దుప్పట్లు, చీరలు పంపిణీ


చీరలు పంపిణీ చేస్తున్న ప్రసాదరావు

మాడుగుల, న్యూస్‌లీడర్:
మండలంలోని సత్యవరం గ్రామానికి చెందిన పుట్టా ప్రసాదరావు, భవానీ దంపతులు తమ తల్లిదండ్రులు పుట్టా సూర్యనారాయణ, సూర్య కుసుమ జ్ఞాపకార్థం నిరుపేద వృద్ధులకు 40 మందికి దుప్పట్లు, చీరలు, తువ్వాళ్లు, బియ్యం మంగళవారం పంపిణీ చేశారు. సేవా కార్యక్రమాలలో భాగంగా ప్రతీ ఏటా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్టా సంతోష్, పుట్టా జయమ్మ, సాయి భవ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ

లోకేష్ జన్మదినోత్సవాన్ని పుస్కరించుకొని సేవా కార్యక్రమాలు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
రాష్ట్ర పంచాయతీరాజ్, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ మంత్రిగా బాధ్యతలను చేపట్టిన రెండేళ్లలోనే గ్రామాలను పట్టణాలకు దీటుగా అభివృద్ధి చేశారని స్టేట్ ఏపీఎంఎస్‌డీసీ డాక్టర్ కేకేవీపి నారాయణరావు అన్నారు. మంగళవారం స్థానిక ఎన్టీఆర్ వైద్యాలయంలో లోకేష్ జన్మదిన వేడుకల సందర్భంగా సూపరింటెండెంట్ జగన్మోహన్, టీడీపీ నాయకులతో కలిసి రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తల సంక్షేమానికి పలు పథకాలను ప్రవేశపెట్టిన ఘనత నారా లోకేష్‌కే దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో లోకేష్ నాయకత్వంలో టీడీపీ ఘన విజయం సాధించడం ఖాయమని నారాయణరావు అన్నారు. అర్బన్ జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర మాట్లాడుతూ పార్టీలో ప్రభుత్వంలో లోకేష్ కీలక బాధ్యతలను వహిస్తూ పంచాయతీరాజ్‌శాఖను నిర్వహిస్తున్నారని కొనియాడారు. ప్రతీ గ్రామంలో ఎల్ఈడీ బల్బులతో కాంతులు వెదజల్లే విధంగా ప్రణాళిక రచించారన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కోట్ని బాలాజీ, పట్టణ తెలుగుయువత అధ్యక్షుడు గొర్లి శేఖర్, బొద్దపు ప్రసాద్, సిరపల్లి సన్యాసిరావు, బోడి వెంకటరావు, మళ్ల సంతోష్, పొలిమేర ఆనంద్, బొద్దేడ మురళి తదితరులు పాల్గొన్నారు.


రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేస్తున్న దృశ్యం

పార్టీ కార్యాలయంలో...
రాష్ట్ర మంత్రి లోకేష్ 35వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ కార్యాలయంలో పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు కేక్‌కట్‌చేసి జన్మదిన వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కేకేవీపి నారాయణరావు, మళ్ల సురేంద్ర, డాక్టర్లు కె.విష్ణుమూర్తి, కె.సత్యవతి, కోట్ని బాలాజీ, పొలిమేర నాయుడు, కొణతాల నూకునాయుడు, దొడ్డి జగదీష్, మళ్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

Dwaraka

సంచలన వార్తాపత్రిక
లీడర్
విశాఖపట్నం సిటీ

రథసప్తమికి ప్రత్యేక బస్సులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: రథసప్తమి సందర్భంగా అరసవిల్లిలో వెలసిన శ్రీ సూర్యనారాయణ స్వామివారి ఆలయానికి వెళ్ళేం దుకు బస్సులు ఏర్పాటు చేశారు. అరసవిల్లి వెళ్ళే భక్తుల కొరకు అరస విల్లికి వెళ్లేందుకు విశాఖపట్నం ఆర్‌టీసీ ప్రత్యేక బస్సులు నడపడానికి ఏర్పాటు రీజనల్‌మేనేజర్ జి. సుదేష్ కుమార్ తెలిపారు. రవాణా సౌకర్యం కొరకు సింహాచలం డిపో 9959 225592, గాజువాడ డిపో 99592 25591, కూర్మన్నపాలెం డిపో 99592 25593,విశాఖపట్నం డిపో995 922 5594,మద్దిల పాలెండిపో9959225597 ఫోన్‌నెంబర్లను సంప్రదించవచ్చాన్నారు.



ఛలో ఢిల్లీ , రైల్ నిరసన కార్యక్రమాలకు మద్దతు ఇవ్వాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు , పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కె. హరిబాబును మాజీ మంత్రి శ్రీ కొణతాల రామకృష్ణ ఉత్తరాంధ్ర చర్చా వేదిక సభ్యులు కలసి మద్దతు కోరుతున్న చిత్రం - న్యూస్‌లీడర్, విశాఖపట్నం

ప్రకాష్ నగర హైస్కూల్లో అమ్మకు వందనం



తమ తల్లులకు పాదాభి వందనం చేస్తున్న విద్యార్థులు

మల్కాపురం, న్యూస్‌లీడర్ :మల్కాపురం జీవీఎంసీ 48వ వార్డు మల్కాపురం ప్రకాశ నగర జీవీఎంసీ హైస్కూల్ లో సోమవారం అమ్మా వందనం కార్యక్రమము జీవీఎంసి స్కూల్ హెడ్ మాస్టర్ సుబ్బారావు అధ్యక్షత నిర్వహించారు ఈ కార్యక్రమము ను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అమ్మా వందనం నిర్వహాయించడం నాకు చాలా సంతోషం గా ఉన్నది అన్నారు అనంతరం విద్యార్థులు తల్లి తోఆశీస్సులు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ 48వ వార్డు టీడీపీ అధ్యక్షుడు కోరుబిల్లి రాము , రాజబాబు , పి.చిన్న , మనీమ్మ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు

మల్కాపురంలో వైభవంగా పరస



పరసలో డాన్స్ చేస్తున్న యువకులు

మల్కాపురం, న్యూస్‌లీడర్ : మల్కాపురం జీవీఎంసి 49వ వార్డు మల్కాపురం గ్రామ దేవత మారిడిమాంబ అమ్మవారి ఆలయం వద్ద సోమవారం కాకి అప్పన్న పరస వైభవంగా నిర్వహించారు . ఈ సందర్బంగా మారిడిమాంబ ఆలయ ప్రాంగణంలో సేవగరిడి .రికార్డింగ్ డాన్స్ , డాన్స్ బాబీ డాన్స్ , ఆర్కెస్ట్రా తదితర అక్షరణగా నిలిచాయి. 49 వార్డు టీడీపీ వార్డు అధ్యక్షుడు మజ్జి సోమేష్ , 49వ వార్డు మహిళా అధ్యక్షురాలు ఎస్. శ్రీలక్ష్మి .టీడీపీ నాయకులు సన్యాసిరావు,పోలిరెడ్డి దైవ జాలరి సేవా సంఘం వారి యేల్లజీ రావు , దుర్గారావు , సానికులు ఆలయం ప్రత్యేక పూజలు నిర్వహించారు .అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి దర్శించుకున్నారు

సర్పంచ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి అచ్చెన్న



పరామర్శిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

టెక్కలి న్యూస్‌లీడర్: టెక్కలి నియోజకవర్గం నందిగాం మండలం సైలాడ సర్పంచి గున్న పద్మావతి ఇటీవల మరణించారు. ఈ సందర్భంగా ఆమె స్వగ్రామం దేవాడలో ఆమె నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు గున్న మన్మధరావును పరామర్శించిన గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఈకార్యక్రమంలో పొలకి చంద్రశేఖర్ రావు,బాగడి శేషగిరిరావు, మరియు గ్రామస్తులు తదితరులు హాజరయ్యారు.

సామూహిక అక్షరాభ్యాసం

సీతంపేట, న్యూస్‌లీడర్ : సీతంపేటలో వివేకానంద విద్యవిహార్ పాఠశాలలో వసంతపంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు .పాఠశాలలోనే సరస్వతీదేవి గ్రహం వద్ద పూజ ,హెూమం చేశారు .అనంతరం సామూహిక అక్షరాభ్యాసం చేశారు .ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సూర్యనారాయణ, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు

ఘనంగా అమ్మకు వందనం



తల్లులకు పాదాభి వందనం చేస్తున్న విద్యార్థులు

టెక్కలి న్యూస్‌లీడర్ : అమ్మకు వందనం కార్యక్రమం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు .సీతంపేటలో బాలికల ఆశ్రమ పాఠశాలలో డిప్యూటీ డిఇఓ జీ రామ్మోహనరావు,సీసీటీపీ జ్యోతి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మను దైవంగావందనము చేయడం మంచి అలవాటని అన్నారు.మాతృమూర్తుల ఆశీర్వాదం తీసుకుంటే అంతా మంచి జరుగుతుందని ఆయన అన్నారు .తల్లికి మించిన దైవం లేదని విద్యార్థి లకు వివరించారు .ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.సుబ్బారావు ,వార్డెన్ అమల తదితరులు పాల్గొన్నారు

ఏఆర్ పోలీసుల మొబలైజేషన్ ప్రారంభం



పునశ్చరణ తరగతుల్లో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: విశాఖపట్నం జిల్లా అర్మడు రిజర్వు పోలీసుల మొబలైజేషన్ (పునశ్చరణ తరగతులు) జిల్లా ఎస్‌పి రాహుల్ దేవ్ శర్మ ఐపీఎస్, కైలాసగిరి పోలీసు మైదానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పునశ్చరణ తరగతులకు జిల్లా అర్మడు రిజర్వు సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు. ఈ తరగతులలో పీటీ, పరేడ్, వెపన్స్ అండ్ టాక్‌టిక్స్, ఫీల్డు క్రాఫ్టు, మాబ్ ఆపరేషన్, యోగా, ఫైరింగ్ ప్రాక్టీసు వివిధ దశలలో 15 రోజుల పాటు నిర్వహిస్తారని తెలిపారు. ఈ పునశ్చరణ తరగతుల ద్వారా అర్మడు రిజర్వు సిబ్బంది నూతనోత్స హంతో తమ విధులు నిర్వర్తించుటకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని ఆయన అన్నారు. అలాగే విధి నిర్వ హణలో ఎంతో క్రమశిక్షణతో మెలిగి తమకు అప్పగించిన విధులను సక్రమంగి నిర్వహించాలని, నూతన ఒరవడులను అలవర్చుకోవాలని సూ చించారు. ఈ కార్యక్రమానికి జి. శ్రీకాంత్, అదనపు ఎస్‌పీ (పరిపాలన) ఎన్ఎస్ఎస్ శేఖర్, డీఎస్‌పీ, డీఏఆర్, రిజర్వు ఇన్స్‌పెక్టర్స్ పి. నాగేశ్వరరావు, ఎం. వెంకటరమణ, ఎల్ మన్మధరావు, పి. సుబ్రహ్మణ్యం, అర్మడు రిజర్వు సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు అండగా చంద్రన్న బీమా



పాస్‌బుక్ నమూనా చెక్కును అందజేస్తున్న పాండురంగారావు

మధురవాడ, న్యూస్‌లీడర్: పేద కుటుంబాలకు చంద్రన్న బీమా ఎంతో అండగా ఉంటుందని టీడీపీ అర్బన్‌జిల్లా అధికార ప్రతినిధి సనపల పాండురంగారావు అన్నారు. 39వ వార్డు తెన్నేటినగర్‌లో ఇటీవల మృతిచెందిన కొన్నెటి రంగారావు కుటుంబానికి ప్రధానమంత్రి చంద్రన్న బీమా పథకం కింద రెండు లక్షల రూపాయలు మంజూరు అయిన నగదు జమ చేసిన పాస్‌బుక్ నమూనా చెక్కును పాండురంగారావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో 5 వేల రూపాయల నగదును అందజేయడం జరిగిందని, ఇప్పుడు 1,95,000 రూపాయల నగదు రంగారావు భార్య వెంకటరత్నం అకౌంట్‌లో జమఅయిందని తెలిపారు. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్‌టీఆర్ తెలుగుదేశంపార్టీ స్థాపించారని, నేడు చంద్రబాబునాయుడు రాష్ట్రముఖ్యమంత్రి పేద ప్రజల కోసం చంద్రన్న బీమా, విదేశీ విద్య, ఫీజు రియంబర్స్‌మెంట్, రైతు రుణమాఫీ, డ్వాక్రా మహిళల రుణమాఫీ, వ్యవసాయ సబ్సీడీ, వృద్ధ్యాప్య, వితంతు, వికలాంగులు పింఛన్లు వంటి పథకాలు ప్రవేశపెట్టిన ఘనత చంద్రన్నకే దక్కిందని అన్నారు. పప్పుల రామరాజ్యం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పైడి పుణ్యవతి, సనపల రత్నకుమారి, కె. దాయమ్మ, ఎస్. రామలక్ష్మి, టీడీపీ నగర యువత కార్యదర్శి మూల రాము, ఆర్గనైజింగ్ సెక్రటరీ పేడాడ సత్యనారాయణ, టీడీపీ నాయకులు బత్తుల శ్రీనివాస్ చక్రవర్తి, ఎం. నాగన్న, కంచరా, అజయ్, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

వీడియో జర్నలిస్టు సురేష్‌కు వీజేఎఫ్ ఆర్థిక సాయం



గాయపడిన సురేష్‌కు ఆర్థిక సాయం అందజేస్తున్న గంట్ల శ్రీనుబాబు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : స్టీల్ ప్లాంట్ వద్ద రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి గాజువాక సింహగిరి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లోకల్ ఛానల్ రిపోర్టర్ సురేష్‌ను ఎపి వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి, వీజేఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు , ఫెడరేషన్ నగర అధ్యక్షుడు పి నారాయణ్, బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇరోతి ఈశ్వరావు పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును శ్రీనుబాబు అడిగి తెలుసుకున్నారు. 11 ఏళ్ల సురేష్ కుమారుడు కూడా తీవ్రంగా గాయిపడి ఆర్ కె ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాటాడుతూ సురేష్‌కు 12 వేల రూపాయిల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందని మరికొంత ఆర్థిక సహాయాన్ని అందించనున్నట్లు తెలిపారు. సీనియర్ జర్నలిస్టులు పిఎస్ ప్రసాద్, గౌతమ్, గోవింద్, సంజీవ్, వాసు, అప్పలరాజు, శేషు, శశి, గణేష్ తదితర్లు పాల్గొన్నారు.

అర్బన్ జిల్లా టీడీపీ కార్యాలయంలో లోకేష్ జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే గణేష్‌కుమార్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : రాష్ట్ర ఐటీ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి, కేంద్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను జిల్లా పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ కేక్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకేష్ జన్మదిన వేడుకలు మూడురోజుల నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పుర్రా విజయకుమార్, అధికార ప్రతినిధి సనపల పాండురంగారావు, త్రిమూర్తులు, దొడ్డి రామానంద్, ప్రణవ్‌గోపాల్, చక్రవర్తి, జగదీష్, ఈతలపాక సుజాత, ఇరోతి చినకుమార్, కీర్తిప్రసాద్, వాసవి తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న షేక్ ముజాహిద్

ఏయూ ప్రధాన గేట్ వద్ద..

ఏయూ ప్రధాన గేట్ దగ్గర గల ఏయూ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు షేక్ ముజాహిద్ ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమంలో అర్బన్ టీడీపీ ఉపాధ్యక్షుడు బొట్ట వెంకటరమణ, పీతల అమరేంద్ర ముఖ్య అతిదులుగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ నాయకులు వీర్రాజు, దేవుడు,బలరామ్ నాగేశ్వరరావు, రమేష్, బాజీ, సోహెల్, రాజశేఖర్, వంశీ, ద్వారక, ఉజ్వాల్, ప్రసాద్, అలీ, అంజనేయులు పాల్గొన్నారు

టెట్ నమూన పరీక్ష పోస్టర్ ఆవిష్కరణ



టెట్ నమూన పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ :2018 డీఎస్సీ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 5 నుండి టెట్ పరీక్ష నిర్వహించనుంది. టెట్, డిఎస్సీ వేర్వేరుగా నిర్వహిస్తుండటంతో అభ్యర్థుల్లో పేపరు తయారీపై ఉన్న అనుమానాలను నివృత్తి చేసేందుకు, పరీక్షపై ఒక సంపూర్ణమైన అవగాహన కల్పించేందుకు డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో జనవరి 28న మధ్యాహ్నం 2 గంటలకు టెట్ నమూనా పరీక్ష ఆఫ్‌లైన్‌లో నిర్వహిస్తున్నట్లు డివైఎఫ్ఐ నగర అధ్యక్ష, కార్యదర్శులు యు.ఎస్.ఎన్.రాజు, వి.కృష్ణారావులు తెలిపారు. మద్దిలపాలెంలో ఉన్న డివైఎఫ్ఐ నగర కార్యాలయంలో గోడపత్రిక విడుదల చేసారు. ఈ నమూనా పరీక్షలో పాల్గొనే అభ్యర్థులంతా జనవరి 26వ తేదీలోపు పేరు నమోదు చేసుకోవాలని కోరారు. డివైఎఫ్ఐ మద్దిలపాలెం, గాజువాక, పెదగంట్యాడ కార్యాలయాల్లో పేరు నమోదు చేసుకోవచ్చును. లేదా 9666325622, 9966332973, 7382272842 నంబర్లుకు ఫోన్ చేసి పేరు నమోదు చేసుకోవాలన్నారు. పరీక్ష రుసుము 50 రూపాయలు వసూలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో డివైఎఫ్ఐ ఆఫీస్‌బేరర్స్ కె.పృధ్వీరాజు, జి.సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

రాంగోపాలవర్మను అరెస్టు చేయాలి



ఫిర్యాదు చేస్తున ఐద్వా సంఘం మహిళలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: మహిళలను అవమానించేలా చిత్ర నిర్మాణం చేపడుతున్న దర్శకుడు, నిర్మాత రాంగోపాలవర్మను తక్షణమే అరెస్టు చేయాలని ఐద్వా ప్రతినిధి బృందం సీపీ కార్యాలయంలో డీసీపీ నాగేంద్రకుమార్‌కు వినతి పత్రం అందించారు. డీసీపీ నాగేంద్రకుమార్ స్పందిస్తు నాలుగు రోజుల్లో చర్యలు చేపడతామని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఐద్వా నగర కార్యదర్శి ఆర్ ఎస్. మాధవి మాట్లాడుతూ ఇప్పటికే ఎంవీపీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేసామన్నారు. రాంగోపాల వర్మ నిర్మిస్తున్న జీఎస్‌టీ సినిమాను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు నిషేధించాలని వాడు డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో ఐద్వా సహాయ కార్యదర్శి పి.మణి, బేగం, సీహెచ్ సుమిత్ర, కె.కుమారి, పద్మావతి, ఎల్.చిన్నారి, అజయ్, జ్యోతీశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

బీసీ రుణాలకు దరఖాస్తు గడువు జనవరి 31

విజయనగరం, న్యూస్‌లీడర్: ఆర్థిక సంవత్సరంలో ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకు లింకేజితో కూడిన సబ్సిడీ రుణాలను మంజూరు చేయుటకు ఆదేశాలు జారీ చేసిందని జిల్లా కలెక్టరు వివేక్ యాదవ్ తెలిపారు. విజయనగరం జిల్లాకు రూ. 12.76 కోట్లతో 638 మందికి లబ్ది చేకూర్చడానికి నిర్ణయించామన్నారు. రెండు లక్షల రూపాయలు యూనిట్ ధరలో 50 శాతం సబ్సిడీ, 50 శాతం బ్యాంకు రుణం ఉంటుందన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కులాల వారు పట్టణ ప్రాంతాలలో రూ. 1.03 లోల లోపు, గ్రామీణ ప్రాంతాలలో రూ. 81 వేలు లోపు వార్షిక ఆదాయం గల 21 నుండి 50 సంవత్సరాల మధ్య వయసువారు అర్హులన్నారు. వారు ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని మండల, మున్సిపల్ స్క్రీనింగ్ కం సెలక్షన్ కమిటీ ఆమోదం పొందాల్సి ఉంటుందన్నారు. వెబ్‌సైట్‌లో నెల 31వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఇతర వివరాలకు 08922-272080, 9440966575 నెంబర్లకు సంప్రదించవచ్చని తెలిపారు.

దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ



దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందజేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ఎన్టీఆర్ వర్థంతి సందర్భంగా జరిగే 9 రోజుల కార్యక్రమంలో భాగంగా తూర్పు నియోజక వర్గంలో వికలాంగులకు 10 ట్రైసైకిళ్లను నువ్వుల శేషగిరిరావు ఆర్థిక సహాయంతో, వెలగపూడి రామకృష్ణబాబు వికలాంగులకు అందించటం జరిగింది ఈ కార్యక్రమంలో నువ్వుల శేషగిరిరావు, బైరెడ్డి పోతన్న రెడ్డి, ఒమ్మి పోలరావు, కాళ్ళ శంకర్, ఒమ్మి అప్పారావు, బోర ధనరెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

దళిత మహిళకు పరిహారం చెల్లించాలి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: జెర్రిపోతులపాలెం దళిత మహిలపై దాడి జరిగి నెలరోజులు కావస్తున్నా దాడికి గురైన మహిళకు రాష్ట్ర ప్రభుత్వం లక్షా 25వేల రూపాయిలు పరిహారం ప్రకటించినా ఇంత వరకు బాధిత మహిళ అకౌంట్‌లో జమకాలేదని కోరుతూ సీపీఐ(ఎం) నగర కార్యదర్శి బి.గంగరాజు, కెవీపీఎస్ నగర కార్యదర్శి ఆర్పీ. రాజు, ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందించారు.

లయన్స్ క్లబ్ నార్త్ ఈస్ట్ అసోసియేట్ మెంబర్‌గా ఎం.వి. రాజశేఖర్ నియామకం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: లయన్స్‌క్లబ్ నార్త్ ఈస్ట్ కమిటీ వారి ఆధ్వర్యంలో డాబాగార్డెన్స్ ఏరియాలో గల కార్యాలయ ప్రాంగణంలో 2018లో నిర్వహించవలసిన సేవా కార్యక్రమాల నిమిత్తం కమిటీ సభ్యులచే సమావేశంలో లయన్స్‌క్లబ్ నార్త్ ఈస్ట్ అసోసియేట్ మెంబర్‌గా శాశ్వత ప్రాతిపదికన ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం.వి.రాజశేఖర్‌ని నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ నార్త్ ఈస్ట్ అధ్యక్షులు కదిమిశెట్టి గాంధీ, కార్యదర్శి టి. రమణ గుప్త, కోశాధికారి కె.రాధల లయన్స్‌క్లబ్ నార్త్ ఈస్ట్ ప్రతినిధి ఎస్.సోమరాజు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి స్త్రీలో అమ్మను చూడాలి



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు వారితల్లులు, అధ్యాపకులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్స్టిట్యూట్, అమ్మకు వందనం కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతిస్త్రీలో అమ్మను చూడగలిగే పరిణితి, విజ్ఞతను యువత అలవరచుకోవాలని సంస్థ ఇంచార్జ్ సి.వి.ఎస్.దాసు అభిలషించారు. విద్యార్థులు తమకు తల్లులతో సమానంగా సంస్థలో శ్రద్ధగా సేవలు చేస్తున్న వసతి గృహ స్త్రీల పాదాలకు మొక్కి పుష్ప జలాభిషేకం చేసి, వారి ఆశీస్సులందుకున్నారు. అనంతరం అమ్మను గూర్చిన లఘు నాటికలు, పాటలతో కార్యక్రమాన్ని రక్తి కట్టించారు.విద్యార్థులు, అధ్యాపకులు మహిళల పట్ల గౌరవం చూపుతామని ప్రతిజ్ఞ చేశారు.

ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాలి



పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తున్న దృశ్యం

ఉక్కునగరం, న్యూస్‌లీడర్ : ఉక్కు అభ్యుదయ కళావేదిక నెలనెలా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా సీడబ్ల్యూసీఐ అంభేద్కర్ కళాక్షేత్రంలో సంక్రాంతి సంబరాలు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఐద్వా సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు ఎన్.రామారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేఖ విధానలను వ్యతిరేకించాలని, స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కళాకారులు, మహిళలు ముందుండి ప్రజలను చైతన్య పరచాలని కోరారు. ఆర్.కృష్ణార్జున అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉక్కునగర కార్యదర్శి ఎం.గౌరీశంకరరావు, కెటీయూ భాస్కర్, ఎంవీ.స్వామి, సీహెచ్. రామచంద్రరావు, జి.సత్యనారాయణ,కె.సింహాచలం, కె.సత్యనారాయణ, కె.భీమలింగం, వై.రామారావు, వై.సువర్ణరాజు, తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ కొరియాలో

కిమ్ రహస్య ప్రియురాలు



ఆమె పేరు హ్యోన్ సాంగ్ వోల్... ఉత్తర కొరియా అధినేత కిమ్ జాంగ్ ఉన్ కు రహస్య ప్రియురాలు. ఓ అందమైన మిస్టీరియస్ మహిళ. ఉత్తర కొరియా అమ్మాయిలకు బ్రాండ్ అంబాసిడర్. చాలా కాలంగా బయట ఎక్కడా కనిపించ లేదు. కిమ్ తో వచ్చిన విభేదాల కారణంగా, ఆమెను ఉరేసి చంపించారన్న ఆరోపణలూ ఉన్నాయి. ఇంత సంచలనమైన హ్యోన్ సాంగ్... అనూహ్యంగా దక్షిణ కొరియాలో కనిపించింది. సియోల్ లో జరుగుతున్న వింటర్ ఒలింపిక్స్ కు ఆమె రాగా, ఫోటోగ్రాఫర్లు తమ కెమెరాలకు పని పెట్టారు. ఉత్తర కొరియా ఆటగాళ్లకు మద్దతుగా ఉండటంతో పాటు, సాంస్కృతిక కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు వచ్చారు. ఆమె మీడియాతో మాట్లాడేందుకు నిరాకరించగా, ఆమెను చూసిన దక్షిణ కొరియా పౌరులు తమ నిరసనను తెలిపారు. సియోల్ రైల్వే స్టేషన్ వద్ద ఆమెను చూసిన నిరసనకారులు, కిమ్ చిత్రాలను, ఉత్తర కొరియా జెండాలను దగ్ధం చేశారు. పోలీసులు వచ్చి వారిని చెదరగొట్టే వరకూ, తాను చేసేదేమీ లేక జరుగుతున్న నిరసనను సాంగ్ వోల్ చూస్తూ ఉండిపోయారట.

69వ రోజుకు చేరుకున్న జగన్ పాదయాత్ర



చిత్తూరు: జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర 69వ రోజుకి చేరుకుంది. మంగళవారం ఉదయం చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం రెడ్డిగుంట బాడవ శివారు నుంచి ఆయన పాదయాత్రను ప్రారంభించారు. అపై సురమాల గ్రామం వద్ద చిత్తూరు జిల్లాలో ప్రజాసంకల్పయాత్ర ముగుస్తుంది. అక్కడి నుంచి నెల్లూరు జిల్లాలోకి ఆయన అడుగుపెడతారు. సూళ్లూరుపేట నియోజకవర్గం పెళ్లకూరు మండలం పీసీటీ కండ్రిగ నుంచి వైఎస్ జగన్ పాదయాత్ర సాగుతుంది. పెనబాక, పీటీ కండ్రిగ, అర్లపాడు క్రాస్, చెంబేడు మీదుగా నందిమాల క్రాస్, సీఎస్‌పేట, ఉమ్మాలపేట వరకూ పాదయాత్ర కొనసాగుతుంది. నెల్లూరు జిల్లాలో 9 నియోజకవర్గాల్లో ఆయన పాదయాత్ర చేయనున్నారు.

ఐపీఎల్ వేళలు మారాయి!

ఏప్రిల్ 7 నుంచి మే 27వరకు షెడ్యూల్

ఐపీఎల్ టైమింగ్స్ మారాయి. ఐపీఎల్ ఆరంభం నుంచి గతేడాది వరకు వారాంతాల్లో మినహా మ్యాచ్ లు రాత్రి 8 గంటలకు ఆరంభమయ్యేవి. వారాంతాల్లో సాయంత్రం 4 గంటలకు ఒక మ్యాచ్ ఆరంభం కాగా, తిరిగి రాత్రి 8 గంటలకు మరొక మ్యాచ్ వుండేది. దీంతో లేట్ నైట్ వీక్షకుల ఆదరణ తగ్గింది. దీనిని పునరావృతం కానివ్వకుండా చూడాలని బీసీసీఐని ప్రసారకర్త స్టార్ స్పోర్ట్స్ కోరింది. దీంతో బీసీసీఐ ఆట వేళలు మార్చింది. ఈ క్రమంలో ఇకపై 4 గంటలకు ఆరంభమయ్యే మ్యాచ్ లు సాయంత్రం 5:30 నిమిషాలకు మొదలవుతాయి. అలాగే, రాత్రి 8 గంటలకు ఆరంభం కావాల్సిన మ్యాచ్ లు గంట ముందుగా అంటే సాయంత్రం 7 గంటలకే ఆరంభం కానున్నాయి. దీంతో ఈ ఏడాది ఏప్రిల్ 7 నుంచి మే 27 వరకు జరగనున్న ఐపీఎల్ సీజన్ కొత్త వేళలతో కొనసాగుతుంది. ఈ మేరకు ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ ఓ ప్రకటన విడుదల చేసింది. అలాగే ప్రారంభోత్సవం టోర్నీని ఆరంభానికి ఒక రోజు ముందుగా అంటే ఏప్రిల్ 6న నిర్వహించనున్నారు. జనవరి 27, 28 తేదీలలో 360 మంది భారత ఆటగాళ్లతోపాటు మొత్తం 578 ఆటగాళ్లను వేలంలో ఉంచనున్నామని, అప్పటికి ఐపీఎల్ జట్లపై పూర్తి స్పష్టత రానుందని ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ తెలిపింది. కింగ్స్ ఎలెవన్ పంజాబ్ జట్టు తమ ఏడు హోం మ్యాచ్ లలో నాలుగు మొహాలీలో, మూడు ఇండోర్ లో ఆడనుంది. రాజస్థాన్ రాయల్స్ జట్టు ఆడాల్సిన ఏడు హోం మ్యాచ్ ల వేదికలను ఈనెల 24న జరిగే కోర్టు విచారణ తర్వాత నిర్ణయించనున్నారు.

నైవేద్యంగా మద్యం బాటిళ్లు

పూజలు చేస్తున్న చిన్నారులు




అన్నానగర్:

వర్షం కురవాలని, కన్నవారు మద్యం సేవించకూడదని మదురై వీరన్‌స్వామికి మద్యం బాటిళ్లను పెట్టి చిన్నారులు ప్రత్యేక పూజలు చేశారు. ఇంకా గ్రామంలో ఎవరూ మద్యం తాగకూడదని కన్నవారి కాళ్లకు నమస్కరించారు. ఈ ఘటన ఆదివారం చోటు చేసుకుంది. దిండుక్కల్ జిల్లా వేదచందూర్ సమీపంలోని ఇ.చిత్తూర్‌లో మదురైవీరన్ ఆలయం ఉంది. ఇక్కడ పూర్తిగా కూలీలే నివసిస్తూ వస్తున్నారు. ఇక్కడ కొన్నేళ్లుగా వర్షం కురవడంలేదు. మద్యానికి బానిసలై పలువురు దీనస్థితిలో ఉన్నారు. ఈ క్రమంలో ఆ గ్రామానికి చెందిన చిన్నారులు, వర్షం కురవాలని, ఎవరు మద్యం సేవించకూడదని వారి కుల దైవం మదురైవీరన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఇందుకోసం చిన్నారులు చందాలు సేకరించారు. ఆదివారం మేళ, తాళాలతో మద్యం బాటిళ్లు, పూజా వస్తువులను చిన్నారులు ఊరేగింపుతో ఆలయానికి తీసుకొచ్చారు. మద్యం బాటిళ్లను మదురైవీరన్‌కి నైవేద్యంగా పెట్టారు. పొంగలి పెట్టి పూజలు చేశారు. నైవేద్యంగా పెట్టిన మద్యం బాటిళ్లను ఆలయం ముందు పోసి ఎవరు మద్యం సేవించకూడదని, వర్షం కురవాలని చిన్నారులు ప్రార్థించారు. తరువాత కన్నవారి కాళ్ల

ఫీజు కోసం పిల్లల నిర్బంధం

హైదరాబాదు శివారులో అమానుషం!



హైదరాబాదు

కార్పొరేట్ పాఠశాలల ఫీ'జులుం' మరోసారి హైదరాబాదులో బట్టబయలైంది. తల్లిదండ్రుల నుంచి 4 లక్షల రూపాయల ఫీజులు వసూలు చేసిన గ్లోబల్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం 20 వేల రూపాయల బస్సు ఛార్జీ చెల్లించలేదని విద్యార్థులను తరగతి గదిలోకి అనుమతించకుండా లైబ్రరీలో బంధించిన సంఘటన జాతీయ బాలల హక్కుల సంఘం ముందుకు వచ్చింది. దాని వివరాల్లోకి వెళ్తే... హైదరాబాదు శివారు ఉప్పల్ సమీపంలోని ఫీర్జాదిగూడ మున్సిపాలిటీ పరిధిలోని గ్లోబల్ ఇండియా ఇంటర్నేషనల్ పాఠశాలలో రమేష్ అనే వ్యక్తి పిల్లలు మహేష్ (4వ తరగతి), అనూష (6వ తరగతి)లు చదువుతున్నారు. వారి ఫీజుగా రమేష్ 4 లక్షల రూపాయలు చెల్లించారు. అయితే పాఠశాల బస్సు ఫీజుగా 20 వేల రూపాయలు చెల్లించాల్సి ఉండగా అది చెల్లించడంలో ఆలస్యమైంది. ఈ ఆలస్యాన్ని భరించలేకపోయిన పాఠశాల యాజమాన్యం మూడు రోజులుగా పిల్లలను తరగతి గదిలోకి అనుమతించకుండా లైబ్రరీలో నిర్బంధించింది. దీంతో విషయం తెలుసుకున్న రమేష్, పాఠశాల యాజమాన్యంపై బాలల హక్కుల సంఘానికి ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన బాలల హక్కుల సంఘం జాతీయ గౌరవ అధ్యక్షుడు అచ్యుతరావు పాఠశాలను సందర్శించి వివాదం వివరాలు తెలుసుకున్నారు. కేవలం 20 వేల రూపాయల కోసం పిల్లలను లైబ్రరీలో బంధించి వేధించిన పాఠశాల యాజమాన్యం తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగు లక్షల రూపాయల ఫీజు వసూలు చేసిన పాఠశాలపై విద్యాశాఖాధికారులు చర్యలు తీసుకుని పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పిల్లలను మానసికంగా వేధించిన గ్లోబల్ స్కూల్ యాజమాన్యంపైన, ఈ ఘటనకు బాధ్యులైన వారి పైన పిల్లల అక్రమ నిర్బంధం, విద్యా హక్కుకు భంగపాటు, పిల్లల పట్ల క్రూరత్వం తదితర చట్టాల ప్రకారం పోలీసులు కేసు నమోదు చేయాలని ఆయన సూచించారు.

రైలు ఎక్కే ప్రయత్నంలో నటుడు దుర్మరణం!



అప్పటికే కదిలిన రైలును ఎలాగైనా ఎక్కాలన్న తొందరలో మరాఠీ నటుడు ప్రఫుల్లా భలేరావు (22) దుర్మరణం చెందారు. ఈ ఘటన ముంబైలోని మలాడ్ రైల్వే స్టేషన్ లో జరిగింది. తన స్వగ్రామమైన గిర్‌గాంకు వెళ్లాలన్న ప్రయత్నంలో మలాడ్ స్టేషన్ కు వచ్చిన ప్రఫుల్లా, నడుస్తున్న రైలును ఎక్కేందుకు ప్రయత్నించి కింద పడ్డాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయాల పాలైన అతనిని దగ్గరలోనే ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించాడని వైద్యులు స్పష్టం చేశారు. అపై వచ్చిన పోలీసులు, అతని సెల్ ఫోన్ ను పరిశీలించి, మృతుడు నటుడని గుర్తించారు. కాగా, ప్రఫుల్లా భలేరావు బాల నటుడిగా పరిచయమై గుర్తింపు పొందాడు. మరాఠీ టీవీల్లో ప్రసారమైన 'కుంకు', 'తు మాఝా సంగతి', 'నకోషి', 'జ్యోతిబా పూలే' తదితర సీరియల్స్ లలో నటించాడు.

నరరూప రాక్షసుడికి ఇదే సరైన శిక్ష



వాషింగ్టన్ :

సంచలనం సృష్టించిన పెన్సిల్వేనియా హై స్కూల్ నరమేధంలో దోషికి ఎట్టకేలకు శిక్ష ఖరారైంది. అలెక్స్ హ్రిబల్‌కు 60 ఏళ్ల శిక్ష విధిస్తున్నట్లు న్యాయమూర్తి ప్రకటించారు. కిరాతకంగా 21మంది తోటి విద్యార్థులను బలి తీసుకున్న హిబ్రల్(20)కు సంఘంలో తిరిగే హక్కు ఎంత మాత్రం లేదని తీర్పు సందర్భంగా న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. దీంతో పెన్సిల్వేనియా కోర్టు హాల్ విద్యార్థుల తల్లిదండ్రుల చప్పట్లతో మారుమోగి పోయింది. హ్రిబల్ మానసిక స్థితి సరిగ్గా లేదని.. అతనికి జైలు శిక్ష విధిస్తే ఎటువంటి ప్రయోజనం ఉండదని అతని తరపు న్యాయవాది వాదించాడు. ఆ వాదనతో ఏకీభవించని జడ్జి 'ఇలాంటి నరరూప రాక్షసుడితో సమాజానికి ఎప్పటికైనా ప్రమాదమే. తల్లిదం?డ్రులను కూడా చంపేందుకు యత్నించాడు. అతని మానసిక స్థితి ఆధారంగానే మరణ శిక్ష విధించటం లేదు. అతనికి ఇదే సరైన శిక్ష' అని వ్యాఖ్యానించారు. కావాలంటే శిక్ష అనుభవించే ముందు హిబ్రల్‌కు మానసిక వైద్యం అందించేందుకు జడ్జి అనుమతి ఇచ్చారు. అయితే హిబ్రల్ మాత్రం శిక్షను అనుభవించేందుకు నేరుగా జైలుకు వెళ్లాడు. ఇక బాధితులకు నష్టపరిహారం చెల్లించే బాధ్యత హిబ్రల్ తల్లిదండ్రులకు లేదన్న న్యాయవాది వాదనతో జడ్జి ఏకీభవించారు. 2004 ఏప్రిల్ 9న ముర్రేస్విల్లేలోని ఫ్రాంక్లిన్ రీజినల్ హైస్కూల్లో తాను చదివే స్కూల్లోనే కత్తులతో వీరంగం వేసిన అలెక్స్ హ్రిబల్ తోటి విద్యార్థులపై దాడి చేశాడు. రెండు వంట గది కత్తులతో 21 మంది విద్యార్థులను, ఒక వ్యక్తిని విచక్షణరహితంగా పొడిచి హతమార్చాడు. అడ్డొచ్చిన మరికొందరిని తీవ్రంగా గాయపరిచాడు. ఈ క్రమంలో తనను తాను కూడా గాయపరుచుకున్నాడు. ఘటన తర్వాత మీడియాతో మాట్లాడిన హిబ్రల్.. తాను మరింత మందిని చంపాల్సి ఉందని వ్యాఖ్యానించటం గమనార్హం. ఈ వ్యాఖ్యల ఆధారంగానే కోర్టు నిందితుడికి శిక్షను ఖరారు చేసింది.

31న శ్రీశైలం ఆలయం మూసివేత



శ్రీశైలం, న్యూస్‌టుడే: చంద్రగ్రహణం కారణంగా ఈ నెల 31వ తేదీన శ్రీశైలంలో శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామివార్ల ఉభయదేవాలయాలను మూసివేయనున్నట్లు ఈవో భరత్ గుప్తా తెలిపారు. గ్రహణం రోజు తెల్లవారుజామున 3.30 గంటలకు ఆలయ ద్వారాలు తెరచి మంగళవాయిద్యాలు, సుప్రభాతసేవ, మహామంగళహారతులు జరపనున్నట్లు తెలిపారు. ఉదయం 5.30 గంటల నుంచి 7.30 గంటల వరకు సర్వదర్శనం ఉంటుందన్నారు. 8 గంటల నుంచి ఆలయ ద్వారాలు మూసివేయనున్నట్లు తెలిపారు. మరుసటి రోజు ఫిబ్రవరి ఒకటో తేదిన ఉదయం 3.30 గంటలకు తెరచి ఆలయ శుద్ధి, సంప్రోక్షణ, శ్రీస్వామిఅమ్మవార్లకు ప్రాతఃకాలపూజలు జరిపి ఉదయం 6.30 గంటల నుంచి దర్శనాలు, అర్జిత సేవలు ప్రారంభిస్తారన్నారు.

రైల్వే శాఖ నుంచి రెండు అత్యాధునిక రైళ్లు

వైఫై, అత్యాధునిక వసతులు



ప్రయాణ సమయాన్ని తగ్గించేందుకు రైల్వే శాఖ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో రెండు అత్యాధునిక రైళ్లను రూపొందిస్తోంది. ఇప్పుడున్న రైళ్లతో పోలిస్తే ఇవి 20 శాతం తక్కువ సమయంలోనే గమ్యస్థానాన్ని చేర్చ గలవు. వీటిని సెమీ హై స్పీడ్ ట్రైన్స్ గా పేర్కొంటున్నారు. చెన్నైకు చెందిన రైల్వే ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో ఇవి తయారవుతున్నాయి. ముందుగా ట్రెయిన్18 పేరుతో 16 పూర్తి ఏసీ ఆధారిత కోచ్ లతో కూడిన తొలి రైలు ఈ ఏడాది జూన్ నాటికి అందుబాటులోకి రానుంది. ఈ రైల్లో వైఫై, వినోదం, జీపీఎస్ వ్యవస్థలు, ఎల్ఈడీ దీపాలు, ఆకట్టుకునే ఇంటీరియర్ ఉంటాయి. రైలుకు ముందు భాగం సన్నగా పొడవుగా, ఎయిరో డైనమిక్ స్టయిల్ తో ఉంటుంది. శతాబ్ది రైళ్ల స్థానంలో ఈ రైళ్లను తీసుకొచ్చే ఆలోచనతో అధికారులు ఉన్నారు. ట్రెయిన్ 20 పేరుతో మరో రైలు 2020 నాటికి సిద్ధం కానుంది. రాజధాని రైళ్ల స్థానంలో ఈ రైలును ప్రవేశపెట్టనున్నారు.

అందం కోసం మద్యంతో స్నానం

ఏడాదికి రూ.1.94 కోట్ల రూపాయల షాంపేన్ కొనుగోలు



ఉక్రెయిన్

ఉక్రెయిన్ కు చెందిన సింగర్, మోడల్, నటి సతల్యా షమ్రెన్కోవాకు విభిన్నమైన అభిరుచి ఉంది. షాంపేన్ లో మునిగితేలడం ఆమెకు చాలా ఇష్టం. పాకిస్థాన్ మూలాలు కలిగిన బ్రిటీష్ కోటీశ్వరుడు మొహమ్మద్ జహార్ ను 2003లో వివాహం చేసుకున్న అనంతరం ఆమె తన పేరును కమాలియాగా మార్చుకుంది. షాంపేన్ లో మునిగి తేలే కమలియా లెక్కలేనన్ని ఖరీదైన మద్యం బాటిళ్లను ఖాళీ చేస్తుంటుంది. ఆమె ఏడాదికి వినియోగించే మద్యానికి 1.94 కోట్లు ఖర్చవుతాయంటే ఆమె ఏ స్థాయిలో షాంపేన్ కొనుగోలు చేస్తుందో ఊహించుకోవచ్చు. ఆమె స్నానం కూడా షాంపేన్ తోనే చేస్తుందంటే వినడానికి విడ్డూరంగా ఉన్నా వాస్తవమేనని తెలుస్తోంది. ఆమె స్నానానికి మద్యం సిద్ధం చేసేందుకు మొత్తం 22 మంది పనిచేయడం విశేషం. కేవలం అందం కోసమే ఆమె ఈ పని చేయడం విశేషం. ఈ ప్రత్యేకతే ఆమెకు ప్రత్యేక గుర్తింపుతీసుకొచ్చి, వార్తల్లో వ్యక్తిగా నిలబెట్టింది.

పద్మావత్ మేమూ చూస్తాం



సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో తయారైన 'పద్మావత్' చిత్రానికి మార్గం సుగమం కానుంది. ఈ చిత్రాన్ని తాము విడుదలకు ముందే చూడబోమని, అసలు సినిమా విడుదలకు అంగీకరించే ప్రసక్తే లేదని నిన్నటివరకూ భీష్మించుకుని కూర్చున్న కర్ణిసేన, రాజ్ పుత్ వర్గాలు ఓ మెట్టు దిగాయి. సినిమాను విడుదలకు ముందే చూసి అభ్యంతరాలు ఏమైనా ఉంటే చెప్పాలని, వాటిని తొలగిస్తామని సంజయ్ లీలా భన్సాలీ లేఖను రాయడంతో, ఆపై కాసేపటికే తాము సినిమాను చూస్తామని కర్ణిసేన చీఫ్ లోకేంద్ర సింగ్ కల్వి ప్రకటించారు. తనతో పాటు ఉద్యమ బృందంలో ఉన్న మరికొందరు కూడా సినిమాను చూస్తారని ఆయన అన్నారు. తాము చిత్రాన్ని చూడాలని భన్సాలీ కోరారని, ఆయన కోరికను అంగీకరిస్తున్నామని, సినిమా చూసిన తరువాత దీని విడుదలపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. తాము చూశాకే 'పద్మావత్'ను దేశ వ్యాప్తంగా విడుదల చేసుకోవచ్చా? కొన్ని రాష్ట్రాల్లో ఆపాలా? అనే విషయం చెబుతామని తెలిపారు. తమతో పాటు సెన్సార్ బోర్డు నుంచి ముగ్గురు మాత్రమే సినిమా ప్రదర్శనకు హాజరు కావాలని, వారితో పాటు తాము ఎంపిక చేసిన జర్నలిస్టులకు కూడా సినిమాను చూపించాలని కల్వి కోరారు.

సంచలన వార్తా పత్రిక
లీడర్
విశాఖపట్నం
బుధవారం 24-1-2018

పిరమిడ్ సొసైటీకి బ్రాండిక్స్ విరాళం



అచ్యుతాపురం, న్యూస్‌లీడర్ : మండలంలోని పరిపాలెంలో గల పిరమిడ్ ధ్యాన మందిరానికి బ్రాండిక్స్ తరపున పరిశ్రమ ఇండియన్ పార్టనర్ దొరైస్వామి రూ.లక్ష రూపాయల విరాళాన్ని చెక్కు రూపంలో అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధ్యానంతోనే మానసిక ప్రసాంతత వస్తుందన్నారు గ్రామానికి ప్రజలకు యోగా ధ్యానం పే సరైన అవగాహన లేక ఒత్తిడికి గురై అనారోగ్యముతో ఇబ్బందులకు గురవుతున్నారు ప్రశాంతి వాతావరణంలో ధ్యానం శారీరక ఆరోగ్యం పైన అనుకూల ప్రభావం చూపిస్తుందనే విషయం శాస్త్రీయముగా కూడా రుజువు వస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో పిరిమిడ్ నిర్మాణ ప్రతినిధులు ఏస్ లీల ప్రసన్నకుమార్ సిపిఎం సీనియర్ నాయకులు రంగారావు తదితరులు పాల్గొన్నారు.



సినీ పరిశ్రమకు సంబందించిన వేడుకలు జరిగితే ఈ రోజుల్లో హీరోయిన్స్ ఏ రేంజ్ లో దర్శనం ఇస్తారో ప్రత్యేకంగా వివరించాల్సిన అవసరం లేదు. ఏ మాత్రం లిమిట్స్ లేకుండా అందరి చూపు తమ వైపే ఉండాలని చాలా స్టైలిష్ గా రెడీ అయ్యి వస్తారు. అంతే కాకుండా కాస్త మెరిసే డ్రెస్సుల్లో ఘాటుగా కనిపిస్తూ కవ్విస్తుంటారు. అయితే రీసెంట్ గా నార్త్ లో జరిగిన జియో ఫిల్మ్ ఫెర్ అవార్డ్స్ లో కూడా అలాంటి లుక్ లో తారలు చాలా మందే వచ్చారు. కానీ ఎక్కువగా అందరి చూపు ఒక సెక్స్ లేడిపై పడింది. హీరోయిన్స్ అయితే కొంచెం జెలస్ గా ఫీల్ అయ్యి ఉంటారని చెప్పవచ్చు.

మత్తెక్కిస్తున్న ఊర్వశి రౌతేలా

అంతగా ఆకర్షించిన భామ ఎవరంటే.. ఊర్వశి రౌతేలా. స్పెషల్ సాంగ్ తో ఎక్కువగా పాపులర్ అయినా ఈ బ్యూటీ 2013లో బాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చింది. ఆ తరువాత కొన్ని స్పెషల్ పాత్రలతో పరవాలేదు అనేలా తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకుంది. కానీ నిండా పాతికేళ్ల కూడా లేని ఈ ఊర్వశి ఫిల్మ్ ఫెర్ వేడుకలో కనిపించిన విధానం అందరికి షాక్ ఇచ్చింది. బోల్డ్ అండ్ బ్లాక్ బెలూసియో గౌన్ లో హాట్ క్లివేజ్ తో స్టన్ అయ్యేలా చేసింది. పై నుంచి కింది వరకు చాలా ఘాటుగా కనిపించింది. ప్రస్తుతం ఆ ఫొటో సోషల్ మీడియాలో చాలా వైరల్ గా మారింది. సోనమ్ కపూర్ - అలియా భట్ వంటి స్టార్ హీరోయిన్స్ కూడా ఆ వేడుకలో ఉన్నా అందరు ఊర్వశికె ఫిక్స్ అయ్యారు. ప్రస్తుతం హెట్ స్టోరీ 4 - రేస్ 3 సినిమాల్లో ఈ బ్యూటీ నటిస్తోంది.



చిన్న చిన్నపాత్రల్లో అనూ

టాలీవుడ్‌లో ప్రస్తుతం చాలా మంది హీరోయిన్స్ తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలు షాక్ ఇస్తున్నాయి. స్టార్ హీరోలతో ఛాన్స్ దొరికిందంటే పది నిమిషాల క్యారెక్టర్ అయినా పర్లేదు అనేలా గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారు. మరికొంత మంది అయితే కేవలం గ్లామర్ రోల్స్ కి మాత్రమే చేస్తున్నారు. ఒకప్పుడు సమంత దూకుడు సినిమాలో కేవలం పాటలకు కొన్ని సీన్లకు మాత్రమే ఉపయోగపడింది. ఇక రీసెంట్ గా రకుల్ ప్రీత్ సింగ్ కూడా స్పైడర్ లో అలాంటి క్యారెక్టర్ మాత్రమే చేసింది. ఇక అదే తరహాలో ఇప్పుడు అను ఇమ్మన్యుయెల్ కూడా చేస్తోందా అని అనిపిస్తోంది. రీసెంట్‌గా ఈ బ్యూటీ అజ్ఞతవాసి సినిమాలో నటించిన సంగతి తెలిసిందే. అయితే సినిమాపై మొదట భారీ అంచనాలు ఉన్న సంగతి తెలిసిందే. కానీ సినిమా రిలీజ్ అయిన తరువాత మ్యాటర్ మొదటి షోకే అర్థమైంది. అను బేబీ క్యారెక్టర్ కి అంతగా గుర్తింపు కూడా ఏమి రాలేదు. కేవలం గ్లామర్ షో వరకే పనికొచ్చింది. దీంతో అమ్మడి ఆశలు అన్ని అవిరైపోయాయి. అయితే ఈ హీరోయిన్ నెక్స్ట్ కూడా అలాంటి క్యారెక్టర్ అని తెలుస్తోంది. ప్రస్తుతం అల్లు అర్జున్ తో నా పేరు సూర్య అనే సినిమాలో నటిస్తోన్న సంగతి తెలిసిందే. అయితే సినిమా షూటింగ్ కోసం అను కేవలం 15 రోజులు మాత్రమే వర్క్ చేసిందట. దీంతో బేబీ క్యారెక్టర్ లో మ్యాటర్ లేనట్లే అని టాక్ వినిపిస్తోంది. అసలే సినిమాపై అంచనాలు ఓ రేంజ్ లో ఉన్నాయి. ఫస్ట్ ఇంపాక్ట్ ఇంకా హాల్ చల్ చేస్తూనే ఉంది. మరి ఈ సినిమా అనుకి ఎంతవరకు ఉపయోగపడుతుందో చూడాలి.

బాపుబొమ్మే మహానటి మదర్



అచ్చ తెలుగు అందానికి పోలికగా ముచ్చటగా పలికే ముద్దు పేరు బాపు బొమ్మ అని. బాపు బొమ్మ అన్న మాటకు అక్షరాలా సరిపోయేట్టు కనిపించి తెలుగు ప్రేక్షకులందరినీ మురిపించింది అప్పట్లో దివ్యవాణి. బాపు డైరెక్షన్ లో వచ్చిన పెళ్లిపుస్తకం సినిమా హీరోయిన్ గానే ఈనాటికీ దివ్యవాణిని తెలుగు ప్రేక్షకులు గుర్తుంచుకున్నారంటే ఆమె అప్పట్లో ఏ రేంజిలో మెస్మరైజ్ చేసిందో అర్థం చేసుకోవచ్చు. ఈ మధ్య సినిమాల్లో కాకుండా టీవీ సీరియళ్లలోనే ఎక్కువగా కనిపిస్తున్న దివ్యవాణి తెలుగు తెరపై సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేయడానికి రెడీ అవుతోంది. తొలిసారి కెరీర్ లో హీరోయిన్ తల్లి పాత్రలో వెండితెరపై కనిపించనుంది. అలనాటి మహానటి సావిత్రి జీవిత గాథతో డైరెక్టర్ నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్న మహానటి సినిమాలో హీరోయిన్ కీర్తి సురేష్ కు తల్లిగా నటిస్తోంది. అంటే నిజజీవితంలో సావిత్రి తల్లి పాత్రను దివ్యవాణి ఈ సినిమాలో చేస్తోంది. ఇంతవరకు చెన్నైలో ఉన్న తాను తన కుమార్తె చదువు నిమిత్తం హైదరాబాద్ వచ్చానని దివ్యవాణి చెబుతోంది. నటనకు అవకాశం ఉన్న మంచి పాత్రలు దొరికితే సినిమాల్లో నటించేందుకు సిద్ధమేనంటోంది దివ్యవాణి.

మహానటి సినిమాలో ప్రతి పాత్రకు నటులను ప్రత్యేకంగా ఎంపిక చేసుకుని మరీ తీసుకుంటున్నాడు డైరెక్టర్ నాగ్ అశ్విన్. ఎస్.వి.రంగారావు పాత్రను మోహన్ బాబు.. ఏఎన్నార్ పాత్రను విజయ్ దేవరకొండ.. సావిత్రి భర్త పాత్రను దుల్కర్ సల్మాన్ పోషిస్తున్నారు. జమున పాత్రను అర్జున్ రెడ్డి ఫేం షాలినీ చేస్తోంది. ఇప్పుడు సావిత్రి తల్లి పాత్రకు దివ్యవాణి లాంటి సీనియర్ యాక్టర్ తో చేయిస్తున్నారు. కాస్టింగ్ విషయంలో చాలా కాలిక్యులేటెడ్ గా వెళ్తున్నారు మహానటి టీం.



డేర్‌డెవిల్‌గా చైతూ సవ్యసాచి

హీరోయిన్ సమంతతో పెళ్లికి ముందుగా నాగచైతన్య యాక్షన్ ఓరియంటెడ్ ఫిలిం యుద్ధం శరణం చేశాడు. సినిమాలో యాక్షన్ సీన్లు బాగానే ఉన్నా కథ రొటీన్ అయిపోయేసరికి అదేమో బాక్సాఫీసును ఏ మాత్రం ఆకట్టుకోలేకపోయింది. సినిమా రిలీజ్ అయిన కొద్దిరోజులకే సమంతను పెళ్లి చేసుకుని కాస్త షూటింగులకు గ్యాపిచ్చాడు. కొద్దిరోజుల్లోనే తిరిగొచ్చి ప్రేమమ్ ఫేం చందు మొండేటితో సవ్యసాచి షూటింగ్ మొదలుపెట్టేశాడు. సవ్యసాచి సినిమాను కూడా డైరెక్టర్ చందు మొండేటి యాక్షన్ ఓరియంటెడ్ గానే తీర్చిదిద్దుతున్నాడు. ఇందులో నాగచైతన్య కొన్ని ప్రత్యేక శక్తులున్న వ్యక్తిగా కనిపించబోతున్నాడు. అందుకు తగ్గట్టే అతడిని డేర్ డెవిల్ లా చూపించబోతున్నాడని సవ్యసాచి టీం చెబుతోంది. ఈ సినిమాలో ఆరు మేజర్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉంటాయని.. అవన్నీ ప్రేక్షకులను కట్టిపడేసేలా ఉంటాయని.. వాటిని ఓ రేంజిలో తీస్తున్నారని సినిమా యూనిట్ సభ్యులు అంటున్నారు. మూవీలో ఈ యాక్షన్ సీన్స్ హైలైట్ గా నిలుస్తాయనే నమ్మకంగా ఉన్నారు. దీనికితోడు ఈ సినిమాలో నెగిటివ్ రోల్ ను మాధవన్ చేస్తున్నాడు. హీరోను ఢీకొట్టే బలమైన విలన్ గా అతడు కూడా మరింత మెప్పిస్తాడని అంటున్నారు. ఈ యాక్షన్ ఎపిసోడ్స్ కోసం సినిమా ప్రొడక్షన్ హౌస్ మైత్రి మూవీ మేకర్స్ భారీ మొత్తమే వెచ్చిస్తోందని తెలుస్తోంది. చైతు కెరీర్ లో యాక్షన్ సన్నివేశాల కోసం ఇంత రేంజిలో వెచ్చించడం ఇదే ప్రథమం. లవ్ స్టోరీలతో గుర్తుంచుకోదగిన హిట్లు కొట్టిన చైతుకు మాస్ ఎంటర్ టెయినర్లలో హిట్ ఇంతవరకు అందని ద్రాక్షగానే ఉంది. చూస్తుంటే సవ్యసాచి అతడి ఆశలు నెరవేర్చేలా ఉన్నాడు. లెట్స్ వెయిట్ అండ్ సీ.

మరో వారసుడు రెడీ



సినిమాల్లోకి వారసులు వచ్చేయడం కొత్తేమీ కాదు. అలాగే తమకు ఉన్న ఫేమ్ ను ఉపయోగించుకుని కుటుంబంలోని ఇతర వ్యక్తులను కూడా ఇండస్ట్రీకి పరిచయం చేసేసి.. అదృష్టం పరీక్షించుకోవడం చూస్తూనే ఉంటాం. హైద్రాబాద్‌లోనే సెటిల్ అయిపోయి టాలీవుడ్‌లో పాగా వేసేసిన టాప్ బ్యూటీ రకుల్ ప్రీత్ సింగ్. ఇప్పటికే ఇక్కడ వ్యాపారాలు కూడా చేసేస్తూ దూసుకుపోతోంది. తన ఫ్యామిలీని కూడా హైద్రాబాద్ షిఫ్ట్ చేసేసిన ఈ భామ.. ఇప్పటికే కొన్ని బిజినెస్ లను తమ్ముడికి అప్పగించింది. ఇప్పుడు ఆ తమ్ముడు అమన్ ను సినిమాల్లోకి తెచ్చేందుకు తెగ సిన్సియర్ గా ట్రై చేస్తూ.. ఇండస్ట్రీ జనాలకు సిఫార్సులు కూడా చేస్తోంది. మొత్తానికి ఈ కుర్రాడికి ఓ అవకాశం అయితే వచ్చేసింది. ఇంగ్లీష్.. హిందీ భాషల్లో రూపొందుతున్న సెడిషన్ అనే చిత్రంలో నటించే అవకాశం అందుకున్నాడు అమన్. పలువురు ఇండియన్స్‌తో పాటు ఆస్ట్రేలియన్ యాక్టర్స్ నటిస్తున్న ఈ సినిమాను.. ఆస్ట్రేలియా.. నార్త్ అమెరికా.. ఇండియాలలో షూటింగ్ చేయనున్నారు. ఈ సినిమాలో సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీలో విధులు నిర్వహించే ఏజెంట్ పాత్రలో కనిపించబోతున్నాడు అమన్. ఇప్పటికే షూటింగ్ పూర్తి కాగా.. ఈ చిత్రం తర్వాత తెలుగులో ఓ బడా నిర్మాణ సంస్థ నిర్మించే చిత్రంలో నటించబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది.

తమిళ దర్శకుడుతో జతకట్టనున్న గోపీచంద్



తన 25వ సినిమా షూటింగ్ లో బిజీగా ఉన్న గోపీచంద్ త్వరలో ఓ తమిళ దర్శకుడితో జత కట్టనున్నాడు. గత ఏడాది వచ్చిన రెండు సినిమాలు గౌతం నందా ఆక్సిజన్ ఆశించిన ఫలితం ఇవ్వకపోవడంతో కాస్త డీలాగా ఉన్న గోపీచంద్ ఇప్పుడు చేయబోయే ప్రాజెక్ట్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాడు. విడుదల దాకా వచ్చి ఆగిపోయిన బి గోపాల్ సినిమా 'ఆరడుగుల బుల్లెట్' ఏమైందో నిర్మాతకు తప్ప గోపీచంద్ కు కూడా తెలియకపోవడం విశేషం. ఒకప్పుడు స్టార్ హీరోల సినిమాలకు ధీటుగా మంచి ఓపెనింగ్స్ తెచ్చుకునే స్థాయిలో సినిమాలు చేసిన గోపీచంద్ బాక్స్ ఆఫీస్ దగ్గర వరస పరాజయాలతో మార్కెట్ పరంగా కొద్దిగా డౌన్ అయ్యాడు. తమిళ దర్శకుడు తిరు చెప్పిన స్టోరీ లైన్ బాగా నచ్చడంతో దానికి గోపీచంద్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని విశ్వసనీయ సమాచారం. కోలీవుడ్ లో తీరుకు భీకరమైన ట్రాక్ రికార్డు ఏమి లేదు. అతను ఇప్పటిదాకా తీసిన మూడు సినిమాలు విశాల్ హీరోగా చేసినవే. మొదటిది తమిళ్ లోనే ఫ్లాప్ అయ్యింది. తెలుగులో డబ్ చేసారు కాని విడుదల చేయలేకపోయారు. రెండోది వెంటాడు వేటాడు పేరుతో వస్తే అది కాస్త డిజాస్టర్ గా మిగిలింది.మూడో సినిమా ఇంద్రుడు కంటెంట్ పరంగా పర్వాలేదు అనిపించినా కమర్షియల్ గా విజయం సాధించలేదు. ఇప్పుడు తిరు గౌతం కార్తీక్ హీరోగా తీస్తున్న మిస్టర్ చంద్రమౌళి ప్రస్తుతం సెట్స్ మీద ఉంది. రెజినా ఇందులో హీరొయిన్. ఇలాంటి ట్రాక్ రికార్డు ఉన్న తిరు గోపీచంద్ ను ఒప్పించడం విశేషమే. గోపీచంద్ తన 25వ సినిమా తిరు మిస్టర్ చంద్రమౌళి సినిమాలు పూర్తి చేయగానే ఇది సెట్స్ పైకి వెళ్లనుంది అని సమాచారం. తిరు దర్శకత్వం వహించబోయే మొదటి తెలుగు సినిమా ఇదే అవుతుంది. ఈ మధ్య మన తెలుగు హీరోలు తమిళ దర్శకులతో చేస్తున్నవి పెద్దగా వర్క్ అవుట్ కావడం లేదు. మరి ఇదైనా అ సెంటిమెంట్ బ్రేక్ చేస్తుందేమో చూడాలి.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832**